భారతీస్తవ నైబకము / భారతత్రకము

S/No. 287.

13246

భారతీస్తవస్తబకము.

హరిశతకము.

సావిత్రీవిజయము.

బుర్రా సూరమాంబ.

విరచితము.

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.

1909

శ్రీ

భారతీస్తవస్తబకము.

హరిశతకము.

సావిత్రీవిజయము.

472

బుర్రా సూరమాంబ.

విరచితము.

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.

1909

పీఠిక

నారీమతల్లులారా!

నేగురుకులవాసముచేసి శాస్త్రజ్ఞానము సంపాదించిన దానగాను. భక్తిరస ప్రధానంబులగు కొన్ని గ్రంథంబులంజదివి నానేర్చినంతవరకు సారముగ్రహించి అందుచేబొడమినభక్తిచే నీభారతీస్తవ స్తబకమును, హరిశతకమును, దైవార్పణముగానే నొసంగిన కానుకలును మహాపతివ్రతా తిలకమగు సావిత్రియందు నాకుగలిగిన భక్తిగౌరవములను దెలుపుటకై సావిత్రీవిజయమునురచియించితిని. ఇందనేకదోషములున్నను, చదువరులు మన్నింతురుగాక.

ఇట్లు,

తప్పొప్పుల పట్టిక

పుట	వం_క్తి	తప్పు	ఒప్పు
2	8	త్రి	త్ర
3	27	కం	ఖం
4	27	త్రి	త్రీ
5	12	ముకొన్పితి	చొన్పితరయుక
,,	6	కరి	కిరి
,,	14	ష్యు	స్యు
,,	17	కుంపవిత్రు	కంపవిత్ర
,,	18	చర	చెర
8	18	షితా	షణా
9	18	తో	ద్గో
12	4	భాకరయుక	భకరయుకను
12	18	లవ	గహి
16	23	మతిలోన	వతిభక్తి
18	9	నద్దేవియా	నతులిడుచు
,,	14	పా	ప
20	23	యుందు	నియ
34	3	కాత్మసతియా	దేశమునకా
37	18	లగి	గల

శ్రీ

శ్రీ భారతీ స్తవ స్తబకము

ఉ. శ్రీరమణీయవైభవ సు♦శీలత కాకఁ మొల్లమత్కృపా
నీరధిగాక నొందుగన♦నేరగ నెట్టులటంచు లోనహం
కారముమీర నత్తనెర♦గంటనుజూచు నెయారినాకుసం
సారమునీదు విద్దియనొ♦సంగగ వేడెద నమ్మభారతీ.

ఉ. కోకిలవాణి నాయెడను♦కోపము నెన్నడు సేయకమ్మనీ
వేకడనుంటివో జనని♦యెన్నడు నిన్గనులార గాంతునో
నాకిల దైవమీవనెడి♦నమ్మిక వేడుచు నుంటినమ్మనన్
జేకొని వేగ బ్రోవగను♦జెల్లును నీకు తలంపభారతీ.

ఉ. ఎంచగ గాన సారమున♦నింతులు దోహదమాచరింపగ్రొ
మ్మించును మించుదేహలత♦మీదికిబ్రాకెదు బ్రాకువ్రాలురా
యంచవజీరు మోములన♦నాడు తలోదరి భక్తురాలియుం
దించుకయైన జూపుదయ♦నింకనుజాల మదేలభారతీ. ౩

ఉ. పాయకయుండి నాదరివి♦భాసితకాంతి వెలుంగగా శ్రుతిం
జేయుచు వీణమీటుచువ♦సింపుమి నృత్యసుగీతలోలవై
వేయొసగంగ వేడెద క♦విత్వపటుత్వ చమత్కృతోక్తుల
న్నీయెడ జాలమ్మేలనిక♦యెంతని వేడుదు నమ్మభారతీ. 4

ఉ. పంకజనేత్రు గూర్మిసుతు♦బాయక యుండెదు భామినీమణీ
యింకను జాగుసేయనిది♦యేలనొకో యిటు లెంత వేడినన్
బింకము వీడకుంటివిక♦బీరములాడక తల్లివేగనా
వంకనుజూచి కావుమిసు♦వాణిసరోరుహపాణి భారతీ. ౫

ఉ. వారిజగర్భునెన్నడెడ♦బాయకనుండెదు మానినీమణీ
కోరికలూరగాను మది♦గోరిభజింపుచు నెల్లప్రొద్దు నీ

చారుపదాంబుజాతముల♦సన్నుతిసేయుచు నన్ను బ్రోచు నా
గూరిమిదైవతంబవని♦గొల్చుచునుంటిని నిన్ను భారతీ. 6

ఉ. తల్లిభవత్కృపారసము♦దాసులపై బరగింపుచుండు నీ
చల్లనిచూపులెల్ల వెద♦జల్లుచునిబ్బువిలోన నెల్లెడన్
దల్లులు కిన్కబూనక స♦తంబును బిల్లల బ్రోచురీతి నీ
పిల్లనునన్ను బ్రోవగదె♦పేర్మిదయారసమొల్క భారతీ. 7

ఉ. అమ్మవిశాలనేత్రి సక♦లాగమవర్తిని దివ్యకీర్తి నే
నమ్మితి పూర్ణచంద్రముఖి♦నాదగువాక్కున నిల్చివేగనా
బమ్మెరపోతరాజ కవి♦వర్యునిబోలు వివేక కౌశలం
బిమ్ముహవన్నెకెక్క శర♦దిందుముఖీ కరుణింపు భారతీ. 8

ఉ. ఆర్తజనానురక్షణి ప్రి♦యంబుననన్నొక కంటజూచి నా
యార్తి దొలంగజేసి యన♦యంబును మోహము ద్రుంపలేక దు
ర్వార్తననేమెలంగి కుది♦వంతలనొందుచు నుంటిగాన స
త్కీర్తినొసంగియాజలధి♦కిన్దరిజూపగదమ్మ భారతీ. 9

ఉ. నీకరుణాకటాక్షమున♦నిచ్చలునెవ్వనిజూతు వాతడే
లోకపవిత్రుడయ్యెడు త♦లోదరి నిన్బొగడంగ శక్యమే
ప్రాకటమైనవిద్దెలకు♦పన్నగమూలము నీవగావునన్
నాకిలువేల్పువంచు మది♦నమ్మితిసుమ్ము నిజమ్ము భారతీ. 10

ఉ. దేవిభవత్స్వరూపమును♦దివ్యమహత్త్వమవాచ్యమౌట నే
నేవిధినెన్న నేర్తునను♦నేలుమి యల్పమతిన్నతంబునా
భావమునందసూయతయు♦బాయనిగర్వమునాదిగాగ దు
ర్భావముద్రుంచిసర్వజన♦పావని బ్రోవగదమ్మ భారతీ. 11

ఉ శారదసద్గుణాస్పదవి♦శారదగోరెదనామదిన్సువి
ద్యారచనప్రవాహిని సు♦ధామధుర ప్రియ వాఙ్మహోజ్జ్వలా
కారవిభూషిణీయెపుడు♦గాంతునొ నీదగుకోమలాంగము
న్నోరికదీరనంచునెద♦గొంకకవేడెదనమ్మ భారతీ. 12

ఉ. భావజుగన్నయల్లసిరి పైదలికోడలనామదిస్సదా
వేవిధులందలంచిమది వేడుకగోరిభజించి మ్రొక్కెనం
గావగరావ దేమిగజ గామినిభామినివేగనోజగ
త్పావని బ్రోవుమీదయను పద్మజురాణిసువాణి భారతీ. 13

ఉ. నాదరినుండినీదుకరు ణారసమున్సుధనొక్కరీతి నా
మీదనుజల్లిచల్లివర మీగదె కోరినకోర్కెదీర నా
ఖేదములెల్లబాపియిదె కేవలమూఢదురాత్మురాలన
న్నాదరిజేర్చిబ్రోవగదె వేయుభయంబులొసంగి భారతీ. 14

ఉ. దేవిమదాత్మయందునయ దేచ్ఛజరించినివాసియైన దు
ర్భావచయంబు ద్రుంచికదు పాపములన్దొలగించినామదిన్
దావకపాదపద్మముల తప్పకసేవయొనర్చురీతి స
ద్భావము సంగుమీపరమ పావనివేడెదనమ్మ భారతీ. 15

ఉ. గట్టిగకంకణమ్మునను గాచెదనంచునుగట్టుమీదయం
బట్టితినీపదద్వయము పాపనిధిన్నదుంతువంచు నే
పట్టుననైన బ్రోవగల భారమునీయదెనుమ్మయింక న
ట్టిట్టనివేయుమాటలన దేలవచింపగనమ్మ భారతీ. 16

ఉ. ఎక్కుడుకష్టములున్నతము నేవియొసంగెనుపోతరాజు నా
తిక్కనసోమయాజిమరి దేనినొసంగెనుపెద్దకానుకం
దక్కినవారలెల్లమరి తక్కువయేమియొనర్చిరిత్తరి
న్మక్కువతోడనెంచినను మాన్యతజూడవదేల భారతీ. 17

ఉ. ఏవిధినార్యులెల్లభువి నెన్నగవాక్కులయందు బాపులా
జీవులదుర్దశందెలియ జేయుచునున్న నెరుంగనట్లు నా
ర్భావముపీడనిత్యసుఖ భాజనమౌగతిగానకుంటినే
నేవిధినీభవాబ్ధిదరి కీడగజాలుదునమ్మ భారతీ. 18

ఉ. నవ్వుచు ద్రుళ్ళుచున్నతమొ నచ్చి ధనాంధతచేత దుష్కృతం
బవ్వలబొందు శిష్యలను నంతకుబాధల నోర్వజాలకం

గెవ్వననేడ్పుగింకరులు గిటడగింపగలోన పాపిదా
దవ్వలతోంటిదుష్కృతుల ధర్మములందలపోయె భారతీ. 19

ఉ. సారములేనియుట్టిభవ సాగరముద్దరియింపజాలు నా
దారిగనంగనేరకను తావకపాదసరోరుహంబు లం
జేరితినంతమైనయిహ చింతలపై మదిరోసి పాప దు
ర్భారమునొంపనిద్దిశయుపాయముగాగ దలంతు భారతీ. 20

ఉ. భూరిగుణావలంబ సురభూరుహమా భవదీయ సత్పదాం
భోరుహచింతనంబు దలపోయుచు నన్యమునెంగనన్నికే
తీరునబోరిచెదో యిపుడు దేసమయంబు సుఖాలతాంగి న
న్నారము సూపి నాయమితకామిత సిద్ధినొసంగ భారతీ. 21

ఉ. దేవిదురాశయున్నలనిధిందరియించును గానలేకబ
ద్ధావలనీదియీయాది కడదోరివసతంబు నీపదాబ్జసం
సేవనమేయటంచు మదిచెచ్చెరనమ్మి సమస్తలోకస
త్పావనమైన నీదుపదపద్మము సేరితినమ్మ భారతీ. 22

ఉ. భక్తజనావనీనిఖిలపావనినన్దయ జూడవేలనా
సక్తిని సర్వలోకజనసంతతమంగళమైన నీయెడం
భక్తివిధేయతల్గలిగిపావనమా పరతత్త్వవిద్యచే
ముక్తివిధానముల్గనెడిమూలమునూపగదమ్మ భారతీ. 23

ఉ. నమ్మితినీమహాత్మ్యములనాదిగ మెచ్చగ భక్తలోకముల్
నమ్మితినీపదంబులనునన్దరిజేరిచి బ్రోతువంచు లో
నమ్మితినాదువిన్నపమునాదరణంబున జూడవంచు నే
నమ్మితినీవెదిక్కనుచునన్విడనాడగబోకుభారతీ. 24

ఉ. ఉత్పలమాలల స్తబకమొప్పగగూర్చితి తేటమాటలం
దత్పదదోషమెంచక సదానినుగొల్చెడి భక్తురాల నీ
సత్పదపద్మయుగ్మములసన్నిధినుంచితినే గ్రహింపుమో
యుత్పలనేత్రినేధరణినున్నతసద్గతినొంద భారతీ. 25

హ రి శ త క ము

క. శ్రీవరలక్ష్మీకరసం। భావితలావణ్యధీర పాపవిదూరా
నీవే దైవమవనుచును। భావింపుచునుంటినన్ను పాలింపుహరీ. 1

క. ఎక్కడజూచిననాకగు। దిక్కెవ్వరులేరుసుమ్ము దీనశరణ్యా
నిక్కముగు బాంధవుడవును। దిక్కునునీవెక్కరుడవె స్థిరముగనుహరీ.

క. పరమగునాత్మగురుడవు। శరణాగతవత్సలుడవు సంస్తుత్యుడవున్
స్థిరుడవుకరుణాకరుడవు। నరహరివిసమస్తలోక నాథుడవుహరీ. 3

క. లోకాలోకంబులకు। లోకింపుచుబ్రోచుభక్త లోలమురారీ
నీకిదెవందనమికనీ। వేకన్గొనిబ్రోవునన్ను విశ్వేశహరీ. 4

క. నతభక్తలోకపాలన। యతులితతేజోవిలాస యంబుజనాభా
పతితాత్మునననుబ్రోవగ। గతినీవేసుమ్మునన్ను కరుణింపుహరీ. 5

క. మితిలేనిపాతకంబుల। నతిదుర్మతినగుచుసేనొ నర్చితిదేవా
సతతమునునన్నుబ్రోవుమి। పతితులపావనులజేయు పరమాత్మహరీ.

క. ఘనవైరిజంపియాతని। యనుజుడుశరణంబువేడ నభయంబిడికా
చినభక్తవత్సలుడవో। యనఘాననుబ్రోవనీకు నరుదయ్యెహరీ. 7

క. నారాయణయనినంతనె। ఘోరాఘములెల్లబాసి క్రూరుండైనన్
ధారుణిసజ్జనుడై సం। సారాంబుధిగడచునిర్వి చారముగహరీ. ౮

క. పాపిచెడికౌరవేయుడు। కావరమునకోకలొలువ గాద్రుపదజయో
దేవకితనయాకావుము। కావుమనంగావలేదె కమలాక్షహరీ. ౯

క. కరుణానిధికావుమిదే। శరణంబనిమ్రొక్కివేడ చయ్యనజనియా
కరిరాజునుబ్రోవమకరి। ఖరిమార్పగలేదెదనుజ భంజనుడహరీ 10

క. హరియంచునొక్కసారియొ। స్మరియించెడివారిపాపసంఘములెల్లన్
హరియించెదవకటానను। దరిజేర్పగరాదెయింత తడవేలహరీ. 11

తొలుదొల్తమత్స్యరూపునజలనిధియందుజొచ్చి దైత్యుజంపి రయమున
న్నళినాక్ష వేదములనా। జలజాసనునకిడినట్టి సరసుడవుహరీ. 12

సురదైత్యులడరిపోరుచు। కరుణాకరనాముపాల కడలిదరువగన్
సరిలేనికమఠమైమం। దరమునుసీమూపుపైని దాల్చితివిహరీ. 13

కరివగుచుకరుణతోడను। ధరనెత్తితివౌరనీదు దంతాగ్రమునన్
సరసిజభవుడటువేడగ। సరగునజలమధ్యమునకుజనుదెంచి హరీ. 14

నరమృగరూపువకంబము। విరుగగనరుదెంచిదైత్యు వీరునడచియా
సురవైరితనయుజేకొని। కరుణింపగలేదెతొల్లి కమలేశహరీ. 15

కుబ్జవిధంబునబలిగని। యబ్జనవరుమూడడుగుల నడిగితివితుదన్
ముజ్జగములునిండితహహా। సజ్జనుతనిన్నుబొగడ జాలదునెహరీ.

ఖలులగునృపులనడంపగ। బలుదీక్షవహించిబాహుబలిమిమెరయగొ
డ్డలిబూనిననీచెలువము। నలువకునెన్నంగవశమె నలినాక్షహరీ. 17

ధరణిజగానకలంకా। పురికినికపివరులగూడి పోయిదశాస్యుం
బరిమార్చిసతినిజేకొని। బరగితివియయోధ్యపట్ట భద్రుడనహరీ. 18

బుద్ధావతారమవగను। బౌద్ధుడవైత్రిపురదనుజ భార్యలనతివ
శోద్ధారకులపతివ్రతల। బుద్ధులుసెరిపితివికపట పురుషుడనహరీ. 19

తలిదండ్రులచరబాపగ। నిలనుచతుర్బాహుమేఘనీలాంగముతో
నలదేవకీగర్భంబున। వెలసితికృష్ణావతార వేషమునహరీ. 20

ఇలదుష్టులనణచగశి। ష్టులరక్షణసేయుమహిత శోభనకరమం
గళరూపకలికిరూపున। వెలయుదువౌసకలలోక వినుతుడవుహరీ.

మందరగిరిధరసన్ముని। నందితపాదాబ్జనంద నందనవరగో
విందమునుకుందానన్నువె। సందయుజేకొమ్మునిఖిలసంస్తుత్యహరీ. 22

సంతతమంగళరూపము। రాంతకసురలోకవంద్యరంజితహృదయా
దంతికులేంద్రవరదయా। శ్రాంతమునన్నుబ్రోవుకరుణ జల్లుచునుహరీ.

క. నీవాత్సల్యపయోనిధి। దేవాభవదీయభక్త దీనజనులచే
వేవిధములవినుచుండుట। భావమలరినీదుపాలబడియుంటిహరీ. 24

క. పంటనినీదగులావుమ। గంటిమిభక్తార్తిబాపు కరుణారసముం
గంటనిననుబ్రోచెదవని। యుంటనిగతినీదుపాద యుగళముగహరీ.

క. ఇటుతడవేటికిచేసెదు। నిటలాంతసురేంద్రసర్వ నిగమస్తుత్యా
పటుతరమోహజలధిబడి। యెటులీభవసాగరంబు నీదుదునుహరీ.

క. ఘోరదురితజీమూతస। మీరమభవదీయనామ మేగదమముసం
సారమహాపాతకసం। హారముగాపించిబ్రోవ నఘనాశహరీ. 27

క. రామాముఖ సోమగుణ। స్తోమా రణభీమ సకలశుభగుణధామా
కామాదివిదూరమహో। ద్దామా నినునమ్మియుంటి దయజూడుహరీ.

క. అరిలోకభీకరా సుం। దరసరసిజపత్రనేత్ర ధార్మికకరుణా
భరణా నిరుపమశోభా। కరగతభవ మోహపాశ కరుణింపుహరీ. 29

క. గిరిజాధిప సురవరముఖ। యరవిందభవాది వందితాంఘ్రియుగళినీ
చరణసరోజము లెదలో। నెరనమ్మితిబ్రోతువంచు నిరవద్యహరీ. 30

క. వనజోదరనినునమ్మిన। ఘనులకు భవతాపభీతి గలుగదనుచునే
వినినీపదాంబుజంబుల। ననిశముశరణంబుజొత్తు నఘనాశహరీ. 31

క. సనకసనందనవరస। న్మునినుతలోకైకజనక మురవైరిభవ
ఘ్ననమాయనుదరియింపగ। నోనరెదుసుజ్ఞానయోగ మొసగగదెహరీ

క. కడువాదభేదములచే। నెడతెగనిమనోవికార మెపుడిడకనుగా
చెడిదారివీవనినీదగు। నడుగులదలపోతుశాంతి కనయుంబుహరీ. 33

క. మీరకపెద్దలమాటను। దూరకవిద్వజ్జనాళి దోడరినభక్తిం
జేరకధూర్తులసంగతి। కూరిమినినుగొల్చునట్టిగుణమొసగుహరీ, 34

క. పలుకకపరుషవచనములు। దలపకభవదాజ్ఞనెపుడు దప్పితిరుగగా
సలుపకదుష్క్రియలనునే। వెలసెడిసత్కీర్తినిడగవేడెదనుహరీ.

క. సతమీదేహమటంచును। మతిలోఁదలపోసినిత్యమగునీ నామా
మృతరసముగానకనుదు। ర్గతినై చరియింపుచుంటిమహిలోనహరీ.

క. అంచితసుగుణాకరనే। సంచుకసద్గోష్ఠివలన నిపుడిపుడెమదిన్
మంచియుచెడుగును దెలసిస। మంచితముగ జేతునీదుస్మరణంబుహరీ.

క. శేషశయనసజ్జనవర। పోషణజగదేకవీర బుధజననుత స
ద్భాషణయెడతెగకుండెడి। యీషణవర్గంబుబాపి యిపుడేలుహరీ.

క. శరణాగతవత్సలుడను। బిరుదనుచేకొన్న శతుభీక[illegible]కనే
దురితములబారిదప్పగ। శరణన్ననుబ్రోవ వెద్దిసందియముహరీ 39

క. సతతముసకలమెరిగినను। చతురతవశపరచునట్టి సర్వజ్ఞులగా
చిలివన్నెక్కగొప్ప। క్షితిమూఢులగాచికీర్తి చేకొనకహరీ. 40

క. నావంటిపాపుశాలీ। భూవలయమునందుజూడ బోలదుసుబ్రహ్మ
యేవిధిననుదరిజేర్చెదొ। పావనచరణారవింద పరమేశహరీ. 41

క. హితమతిదమయంతియుభూ। సుతసావిత్రీలలామసుమతిమొదలుగా
నతిమాన్యవతులవలెనా। కతులితసుజ్ఞానమొసగు మనిశంబుహరీ.

క వక్షమునకౌస్తుభముశుభ। లక్షణవనమాలికయును లావుగమెరయన్
రక్షించెడి నీరూపము। వీక్షించెడిచూపు నొసగవేడెదనుహరీ. 43

క. ఖగరాట్తురంగ కేశవ। యగణితమణి రత్నభూషితాలంకారా
తగవేటికిననుబ్రోవగ। పగబూనితెనిగమవేద్య పరమాత్మహరీ.44

క. క్షీరాంభోనిధిశయనా। ఘోరారిమదేభహరణ గోపీరమణా
చారుగుణాభరణాకర। సారిదయావారిగావు మనిశంబుహరీ. 45

క. పరియునహరుడనవాణీ।వరుడనముమ్మూర్తులగుచుబరగెడియఘసం
హారనినువర్ణింపగనా। తరమేభువనావలంబ దైవంబహరీ. 46

క. తలవాంచికేలుమోడ్చియు। నలువనుగన్నయ్యనీకునతులొనరింతున్
తలపుమిననునీబిడ్డగ। బలునేరములెంచబోక పద్మాక్షహరీ. 47

క. దాసజనపాలనన్నిటు। గ సిలజేయుటయు దేల కారుణ్యపయో
రాసిభవబంధముల దెగ। గోసిననుం గావుదనుజ కులవైరిహరీ. 48

క. ముక్తినిధానమవసియా। సక్తిని నీపదయుగంబు శరణంటిని స
ద్భక్తులకు జూపురూపము। భక్తేశ్వర జూపినన్ను పాలింపుహరీ. 49

క. దేవాతిర్యజ్ఞానవ। స్థావరమాదిగనుసర్వజగములు నీవై
వేవిధముల వెలసెడినిను। గావరమున గానలేరు కమలేశహరీ. 50

క. అగణితమగుపాతకముల। దెగటార్చిభవాబ్ధిదరికి దేల్చుసతంబో
జగదీశభోగిశయనా। ఖగరాజతురంగ నన్ను కావగదె హరీ. 51

క. ఏతఋణము బాయకనునను। సాక్షిచ్ఛివరూపసర్వ సాక్షివగుచునో
పక్షీంద్రియానకరుణను। రక్షించుమి నిఖిలభక్త రక్షకుడ హరీ. 52

క. ధర్మాధర్మమనకదు। ష్కర్మములొనరించి యిలసుఖములమరగినే
నిర్మలమతితోనినుని। ష్కర్మడవని మర్మమెరిగి గననైతిహరీ॥ 53

క. కోపమునరాయిగాపతి। శాపంబిడనయ్యహల్య శరణుశరణునా
పాపములబాపుమననా। రూపనువిడజేసితౌ సురూపిణిగ హరీ॥ 54

క. రాతినినాతిగజేసియు। ఘాతుకదనుజులనుగూల్చి కౌశికుతోడన్.
ఖ్యాతిగహరువిల్లువిరచి। సీతనుసతిగాగన్న శ్రీధరుడహరీ. 55

క. చిరుతతనంబునజనకుడు। పరిభవమొనరింప కోపభరమునధృవుతో
హరిసిరులొసంగుమననిడి। తరిమురిసామ్రాజ్యపదవి నఖిలేశహరీ.

క. ఉదరమునసుంచిమాధవ। సదయాత్మకశౌరితీవ్ర శరవేదనకా
పదనుంపకనగబోచితి। సదయుతనుత్తరకుమారుసరగుననుహరీ.

క. శ్రీసతియురమునసలరగ। భాసురవిజ్ఞాన వైభవంబు మెరయగన్
కాసింతయైనదయతో। వ్యాసింగనిపోవుభక్త పావనుడహరీ. 58

క. శ్రీనాభిపద్మమునవా। ణీనాయకుడొప్పనోఫణీంద్రశయానా
శ్రీనించునీదుచెల్వము। ధ్యానించినుతింప నెవరితరమగునుహరీ. 59

క. శరణుసరోరుహలోచన। శరణుసదానందమూర్తి శరణుసుకీర్తీ
శరణుసుగుణగణవర్తీ। శరణువివేకానువర్తి శరణంబుహరీ. 60

క. నతులొనరించెదనీకిదె। సతతమువేదాంతవేద్య సన్మునివంద్యా
యతిమూఢచిత్తురాలను। హితమతికరుణించిబ్రోవు మికనైనహరీ.

క. శరణుపవిత్రచరిత్రా। శరణములక్ష్మీకళత్ర శరణుసుమిత్రా
శరణుసరోరుహనేత్రా। శరణముసురవినుతగాత్ర శరణంబుహరీ.

క. కరుణాకటాక్షవీక్షణ। సురహరణపతంగవాహ మోహజలధికిన్
దరిగాననేరకనునీ। మరుగిటుజొచ్చితినిగావు మాలోలహరీ। 63

క. మండితకుండలదీప్తులు। గండతలంబునను మెరయ కౌస్తుభరుచితో
కుండలిశయనుడవైనను। నిండుదయంబ్రోవుమెపుడు నిఖిలేశహరీ.

క. భూతలమంబరవీధియు। పాతాళము రెండడుగుల బడగొల్చిబలిం
బ్రీతినడంచియునట్టుప్ర। ఖ్యాతినిగనునడుగులిప్డు గతినాకుహరీ.

క. ఉరగేంద్రుదుగర్వమడచియు। పరమమునీంద్రునిసుపత్ని పాషాణంబై
ధరణిబడనింతిసేసిన। చరణంబులెనాకునిపుడు శరణంబుహరీ. 66

క. అరుదగుభగవద్గీతల। నరునకుదగజెప్పిశత్రు నాశంబునకై
గురుసారధివై మెరసిన। కరుణాకరమూర్తినన్ను కావగదెహరీ. 67

క. కక్షగొనికౌరవేయుడు। శిక్షింపగసిగ్గుచెరచి శ్రీహరియొకనన్
రక్షింపవయనద్రౌపది। కక్షయచేలములొసంగి తాక్షణమహరీ.

క. చిత్రముగనబ్ధిపైవట। పత్రమునను బవ్వళించి బలమగునిద్రం
పుత్రునిగనినపవిత్రుడ। మిత్రతనారూపుసూపు మేధావిహరీ. 69

క. మందరగిరిధరసుందర। వందితపాదాబ్జయుగళ వనధిగభీరా
బృందావనసంచారా। వందనమిదెనన్నుబ్రోవ వనజాక్షహరీ. 70

క. భావమునీదగుపదరా। జీవములనుజేర్చిదురిత జీమూతతతుల్
బోవగరుణింపుమనుచును। వేవిధములవినుతిసల్పి వేడెదనుహరీ. 71

క. పన్నగశయనానాదగు। విన్నపమాలింపనిగమ వేద్యంబగునీ
చిన్నిపదాంబురుహములవి। సన్నుతదోలగింపనెవు శుభజయింతుహరీ.

క. వనజాసనాదిత్రిదశా। వనసురమస్తకకిరీటభాసితమణిభూ
షణభూషితాంఘ్రియుతపా। వనచరితగజేసినన్ను పాలింపుహరీ. 73

క. యదువంశభూషణాస। ద్బుధకైరవచంద్రపరమపురుషమురారీ
సదయతననుగావగనీ। పదములనేనమ్మియుంటిపరమాత్మహరీ. 74

క. పరిపరివిధములనినునా। తరుగనిదురితములబాపతరుణమిదేనన్
గరుణింపుమితండ్రీయుస। కరుణింపవదేలనింకకమలేశహరీ. 75

క. పాపనిధిననుచునికపరి। తాపమునొందంగజాలదాపైననువే
గాపాడుమనుచునిటునీ। ప్రాపునుజొచ్చితినినన్ను పాలింపుహరీ. 76

క. వందారుసకలసన్ముని। బృందావృతయీశయమిత్రప్రేమాస్పదయా
నందాత్మజనాదగుభవ। బంధంబులద్రుంపుమఖిలపావనుడహరీ. 77

క. ఎన్నశుభపదయుగ్మము। గన్నులగనుగొనుమనఖిలకామితసిద్ధిం
గన్నఫలంబిడియెదప్రా। వెన్నుడనాతలపుదీర్ప వేడెదనుహరీ. 78

క. కరుణాకరమూర్తినను। దరిజేర్పగరాదెయింతతడవేటికినీ
చరణసరోజయుగంబే। శరణనిమరినమ్మియుంటిసతతంబుహరీ. 79

క. కష్టములనొందిదేహమ। నిష్టములనుదాటిబ్రదుకనేరమినిననే
నిష్టనుగొల్చెదకరుణా। దృష్టిన్ననుగావుదేవదేవుండహరీ. 80

క. తావకపాదసరోరుహ। సేవనమేసకలకార్యసిద్ధిదమనుచుం
భావమునదెలిసిసతతము। వేవిధములవేడుచుంటివేబ్రోవుహరీ. 81

క. తలిదండ్రులమొరదీర్పగ। నలరితముగఖడ్గశంఖచక్రాదులతో
నలదేవకిగర్భమ్మున। నలరితిగోపాలకృష్ణుడనబరగిహరీ. 82

క. భుజగేంద్రశయనకేశవ। యజహరసురలోకవందితాకారభవ
త్రిజగత్కళ్యాణంబగు। నిజరూపెరిగించిబ్రోవునిఖిలేశహరీ. 83

క. పరుడపరాత్పరుడరమా। ధరుడయవిద్యనుహరించుతత్వనిదానం
బెరిగింపకున్నసికనె। వ్వరుదిక్కుదలంపుమయ్యవనజాక్షహరీ. 84

క. ఎన్నెన్నిజన్మములనువి। పన్నతనుజనించితినొశుభాకరయిక నే
బన్నములనుబడనేరక। నిన్నుసదాశరణమంటినిక్కముగహరీ. 85

క. రక్షకుడవగుటనాకిల। దక్షతనీవనుమనుంటిదరిజేరిచినన్
రక్షించినరక్షింపక। శిక్షించిననీవెదిక్కుశ్రీధరుడహరీ. 86

క. లీలామానుషరూపయి। దేవానన్బ్రోవజూడవిప్పుడునీవే
లీలననునీటముంచిన। పాలనుముంచిననునీదె భారంబుహరీ. 87

క. జయపాపభరవిమోచన। జయజయయురగేంద్రశయనసరసిజనయనా
జయజనకాత్మజరమణా। జయజయభక్తార్తిహరణజయవరదహరీ.

క. దండమహీనచరిత్రా। దండముధరణిజకళత్ర దశరథపుత్రా
దండమతులితసుగాత్రా। దండముదండంబునన్నుదయజూడుహరీ.

క. జననమరణసంసారము। లనుగుందగలేకనీదు లక్షణయుతమా
ఘనపాదవనజములనే ననిశముదలపోతుగావు మనిశంబుహరీ. 90

క. ధీయుతనన్నెన్నడునెడ। బాయకకాపాడుమీశ పరమేశదయన్.
నాయుపచారములెన్నక। శ్రీయుతసంపదనొసంగుస్థిరముగనుహరీ.

క. నామదినిగలుగుకోర్కులు। రామాయగణితములెట్టులనుదీర్చెదవో
వేమరునినునమ్మితినా। కామితములనొసగుసర్వకర్తవగుహరీ. 92

క. నిరుపమవిక్రమభుజవర। కరుణాకరకలుషదూర-కౌస్తుభధారీ
గిరిధరపాపవిదూరా। పురహరసంస్తుత్యపరమపురుషుండహరీ. 93

క. ఇటునామదనిదురాశల। పటుతరగతినెంపనీకు పగదాననెనీ
కుటిలతను వీడిశ్రీకర। కటకటననుగావరాదె కడువేగహరీ. 94

క. అంతటికి నీవెయనినే। నెంతనిబ్రతిమాలుచున్న నించుకయునునీ
పంతంబువీడియికనా। చింతలబరిమార్పవేమి సేయుదునుహరీ. 95

క. స్వామీనిను సేవించిన। కామితములుదీర్తునంచు ఘనబుధజనముల్
వేమరువినుతింపగవిని। నామనమలరంగ నీకునతులిడెదహరీ. 96

క. కోపముజెందకనాపరి। తాపంబులు బాపనిదియె తరుణంబుసుమీ
గోపాలమూర్తినాకిల। నీపదములెప్రాపుగాదె నిక్కముగహరీ.

క. కందర్పకోటిభాస్వర। సుందరదేదీప్యమాన శోభనయుతనా
డెందంబున నీకిదెశత। వందనములజేతు భక్తవత్సలుడహరీ. 98

క. నాలుగుచేతులలోకర। వాలముశంఖంబుగదయుపటుచక్రమునీ
నీలాంగంబునకాంచన। చేలంబును మెరయుమౌని సేవితుడహరీ. 99

క. గొల్లలయిండ్లకుజనికడు। నల్లరితనమునను వెన్నలనుగొని చేన్
గొల్లగొనిపాలకడవల। నెల్లందిగద్రావినట్టియీశుండహరీ 100

క. ఆటలప్రాయమునసనెకొన। గోటంబై కెత్తితౌరగోవర్ధనమిం
కేటికివేమాటలునీ। సాటియెయే దైవమైనజలజాక్షహరీ. 101

క. వారధిబంధననరహరి। కారుణ్యాంబుధిమురారికలుషవిదారీ
నేరములెంచకనీదుకు। మారిన్నను గావుమింకమధువైరిహరీ. 102

క. ధరణీసురవంశంబున। సరసిజదళనేత్రనిదుసత్కారుణను నే
విరివిగజన్మించితిదే। వరదాసులదాసురాలసుమతినిహరీ. 103

క. వరసుందరాంగవనజా। దరనినునెరనమ్మియున్న దానననువే
కరుణించిబ్రోవునిఖిలా। మరసేవితభువినినూర మాంబికనుహరీ.

క. నీరుతసోమంచికుల। క్షీరాబ్ధినిజననమంది సిరిగలబుట్టా
వారింటజొచ్చితికనే। తీరునబ్రోచెదవుదేవ దేవుండహరీ. 105

క. భూతలజనసేవితవన। జాతాసనకులసుజాత సంస్తుతసుగుణో
పేతపతివ్రతసుగుణ। న్మాతభువననేతసీతమాంబ భువిహరీ. 106

క. దాక్షాయణీశనిభుడుం। బక్షీంద్రధ్వజసముండు మజ్జనకుడుస
ద్దాక్షిణ్యయుతుడుసుగుణా। ధ్యక్షుడువరభీమశంకరార్యుండుహరీ.

క. ఘనముగనీహరిశతకము। నను దినముచదివినను వ్రాసినను విన్నయెడన్
జననమరణసంసారము। లనుజెందకముక్తినోల లాడుదురుహరీ.

శ్రీ

సావిత్రీవిజయము

క. శ్రీకరుణార్తశరణ్యుఁ దయాకరుఁ బరమాత్ము దానవాంతకు గుణర
త్నాకరు ననఘు యశోవిభవాకరు నేఁ గొలుతు నెపుడు భావములోనన్.

చ. వరమణిరత్ననిర్మిత శుభంకరపీఠికపై నురమ్మునన్
సిరి వెలుఁగంగ నాయజుఁడు సేరి పదంబుల నొత్తి గొల్వ నం
బరచరులున్నుతింపఁగను బావనమూర్తి సుధర్మవర్తి శ్రీ
హరి కరుణన్ వసించి మము నాదర మొప్పఁగఁ బ్రోచు గావుతన్. 2

క. ద్వారకయను పురవరమున నారాయణమూర్తి నందనందనుఁడై సం
సారిక్రియ లీలసల్పుచు సారసగర్భాదిదివ్యసన్నుతి మెరయన్. 3

చ. నిరుపమశోభితంబు మహనీయతరోజ్జ్వలమైన దివ్యమం
దిరమున నారదాదిమునిధీరులు గొల్వఁ బదారువేలసుం
దరమణులష్టభార్యలు సతంబుపచారము సేయ కుంభినీ
వరదుఁడు కృష్ణుఁడై సకల వైభవలీలల నొప్పుచుండఁగన్. 4

క. అందుఁగల సతులలోఁ బే
రొందువమో రూపలక్షణోన్నతి జగ
త్సుందరి సత్యాంగన ముద
మందఁగ నొకనాడు సమధికానందమునన్. 5

క. తరుణినిఁ దోడుకొని వనాం
తరములలోనున్న పాండుతనయులఁ గనఁగన్
మురహరుఁ డరుదేరఁగ న
య్యరవిందోదరునిఁ గూడి యతిహితమతియై. 6

చ. అనుపమపుణ్యధుర్య మహిమాన్వితఁ బాండుతనూజకాంత స
జ్జననుత నట్టి కన్గొనఁగఁ జయ్యన నంత ముకుందునింతి తా

మనసు నలరించి రత్నమయమండితభూషణ భూషితాంగియై
వనితలుగొల్వఁగా వెడలె వైభవమొప్పఁగ మందిరంబొగిన్. 7

సీ. చనుదెంచున య్యింతి గనుఁగొనిపాంచాలి
యెదురేగి కౌఁగిటఁగదియఁజేర్చి
మన్ననతోఁదెచ్చియున్న తాసనమున
నునిచి యిట్లని యెనోవనరుహాస్య
యేమికారణమున నేగుదేరఁగనయ్యె
గుశలుఁడే మనముచికుందవాఁడు
డిరవందిరుక్మిణీతరుణికి మోదమే
శుభమే సదాత్త్వాలసుందరులకు

గీ. పరమకళ్యాణమే మనబంధువులకు నిత్యసౌఖ్యంబె శౌరికినిఖిలలోక
పావనచరిత్రునకుఁబాపభంజనునకు నీదురాకకతంబేమినిర్మలాంగి. 8

వ. అనిననమ్మానిని. 9

క. ఎల్లరకు సేమమేయు త్ఫుల్లాబ్జాక్షి రొమదీయపుణ్యమున నిన్నుఁ
దెల్లముగఁగాంచితిని నాయుల్లమున ననుసందియంబిదొకటి వినుమా

గీ. మద్వరున్నిర్వికారు నామాయఁగానిఁ
జెలియ వశపరుపంగ నాకలవికాదు
వదిన! యేపురుషతు లెట్లు వశులుగాగ
మంత్రతంత్రములొనరించిమని పెదమ్మ 10

సీ. వనజాయతాక్షి నీవల్లభులకుఁజేయు
మాయమర్మములే మొమరుగులేక
యెఱిగింపవమ్మ నీచరణంబులకు భక్తి
నెరగివఁదనములింపరయఁజేతు
వేయేల చెప్పనా విభునిమాయలనెన్నఁ
దమ్మిచూలికైనఁదరముగాదు

ఒకచోట నుండి వేరొకచోటఁ గన్పట్టు
నొకయింట శయనించు నొకటఁ జొచ్చు
నొకయింతితో నవ్వు నొక్కతెతోఁ గలహించు
నొక్కతె నదలించు నొకతె దూరు
గీ. నొక్క మాటిట్టులెన్నని యొనరఁ జేయు
మాయలకుఁ బుట్టినిల్లగు మ్మాట లేల
పుట్టుడుగుణంబులుండెనా పొట్టలోన
నారవాని చరితలెన్న నలవియగునె. 12

చ. అనువెడ నవ్వెలందితనయాత్మ నెనవ్వుచు నాసరోజలో
చనఁగని యిట్టులంబలికె సమ్మదముల్ విలసిల్లుచుండనో
వనితరొ మంత్రతంత్రములవల్లఁ బతుల్ వశులౌదురంచు నీ
మనమునఁ గల్గునాతలఁపు మానుము నిక్కము నీకు దెల్పెదన్. 13

క. పతిభక్తికంటె నెక్కుడు। ప్రతములు తపములు నొనర్పవలెనే వినుమ
ట్లతిభక్తి నాచరించెడు। సతికెయ్యది యైన భువిన సాధ్యము గలదే.

గీ. పడతిరో సూర్యచంద్రాదులుడుగణంబు
పంచభూతంబులఖిలప్రపంచములును
నట్లు పతిసేవ సతతంబు నాచరించు
వనితలకు నుత్తమంబులో వశముగావె. 15

సీ. పరమసౌభాగ్యంబు చిరతరసత్కీర్తి
పతిభక్తిచేఁగాదె సతికిఁ గల్గు
పతిని దైవంబట్లు భావించి నిరతంబు
మతిలోన బతిసేవ మరయుచుండి
యత్తమామలయాజ్ఞ నదలించి విదలించి
తగవెంచి యెదురించుచేదలోప కెపుడు
చిత్తమొప్పఁగ వారి సేవ సేయుచునుండి
బావమరుదులందు బంధులందు.

గీ. వలరిసమగౌరవముచూపి యాదరించి
పరమవాత్సల్యనిధియగాఁ బరగుచుండి
వారియాజ్ఞనుమీరక వగలనిడియు
లలనరోపతిభక్తికి లక్షణంబు. 16

చ. వరుఁడొకవేళ గాని పనిభావమునందు దలంచియున్ననో
తరుణిసుధర్మవర్తనుల ధర్మచరిత్రములన్వచింపుచున్
బరువడియాతలంపు నెడఁబాయఁగఁ జేయుచు నిచ్చలున్మదిన్
గరమును సత్ప్రవర్తనముగల్గఁగ నీశ్వరు వేడఁగావలెన్. 17

క. అంబుజలోచనసచ్చరి। తంబులు సుఖదంబులును సుధర్మనిలయగే
హంబులు పరమయశోజని। తంబులుభువిఁబతివ్రతలచరితంబుల్.

ఆ. పుణ్యచరితతొల్లి పూబోణి సావిత్రి। సద్గుణాఢ్యులెల్ల సన్నుతింప
పద్మమిత్రతనయు బారినిబడనున్న। వరుచిరాయునిగనుబరుపలేదె.

వ. అనిన నమ్మగువ లజ్జాభయంబులు పెనఁగొన్న మనంబుతోడ నొ
క్కింత తలవాంచి యద్ద్రుపదరాజనందనకుం బ్రణమిల్లి యిట్లనియె.
అమ్మా దుర్మతినై నేను బలికిన పలుకుల కలుకంజెందక. 20

ఉ. నేరకనీదుచెంగటను నేనిటులంటినటంచు వేమరున్
దూరకమున్నొనర్చి నవిదోషములెల్లఁదొలంగిపోవనా
నేరముసైచి నాకునుసునీతిచరిత్రము గల్గునట్టులా
చారుసరోజనేత్రదగు సచ్చరితంబెఱిఁగింపుమావెసన్. 21

వ. తల్లీ దురితమతినని కరకులాడక నాయందు కరుణచూపి పరమపవిత్ర
యగు నాసావిత్రీదేవి దనపాతివ్రత్య మాహాత్మ్యంబు లోకవిఖ్యా
తంబుగాఁగ నంతకుబారిఁదప్పించి విగతజీవితుండగు జీవితేశ్వరు స
జీవితుం జేసె నంటివ త్తెఱఁగెఱింగింపుమన నక్కురంగలోచనయట్ల
కాకయని యమ్మెలుంగుబోడికిట్లని చెప్పదొడంగె వినుముతొల్లిమద్ర
దేశాధీశ్వరుండైన యశ్వపతియను నరేశ్వరుండు తన బాహువిక్ర

మంబున నరిబలంబులందు్రించి యథేచ్ఛం బ్రజాపాలనంబు సే
యుచున్నంత. 22

శా. సావిత్రీవ్రతమొప్పఁజేయుచుమది న్సంతానముల్లేమి తా
భావంబందునుతించివేడుచును సంభావింపుమీ దేవివే
ప్రోవనాగ్రదేశ్రికరీజనని యీపుత్రార్థినిన్గావుమీ
వేవేగన్గరుణించియిమ్ముసుతులన్ విద్వజ్జనోల్లాసినీ. 23

సీ. అనుచునిట్టులు పదునెనిమిదేండ్లాగి వేడ
వద్దేవియునుబ్రసన్నంబుగాఁగ
సాగిలఁబడినమస్కారంబులొనరించి
కరములుముకుళించిగణుతి చేసి
నిల్చిననద్దేవిసీతపంబునకునై
మెచ్చియోవత్సనే వచ్చితిపుడు
పరమపాతివ్రతఁబ్రఖ్యాతిసంపన్న
సావిత్రియనుపేర సఖియనొర్తు
నిచ్చితిననుచుఁ దానేగెదివంబున
కమ్మహీధవుఁడు తానాత్మనలరి

గీ. మించువేఁడుకను సఖీసమేతుఁడగుచు
మందిరముఁజేరిజనులెల్ల సందడింప
నుత్సవంబునమదిలోన నుల్లసిల్లిఁ
జెలఁగుచుండెను సంతోషచిత్తుఁడగుచు. 24

వ. ఇట్లు దినక్రమంబున గొంతకాలంబు గడువ. 25

క. మునుసావిత్రివచించిన। పనువుననసమానరూప భాసురయగుభా
మినియొర్తుగల్గెవెసనా। జననాథున కమితసంతసంబుజనింపన్. 26

గీ. మున్నుదలఁచిన యట్టులా ముద్దుపట్టి
కలరిసావిత్రియను నామమమరఁజేసి

గోమునను బెంచుచుండ నాకోమలాంగి
పూర్ణశశిబింబమనఁగ నింపునఁదలిర్చె. 27

వ. ఇట్లు దినదినప్రవర్ధమానయై పెరుగుచుండ నాధరావల్లభుండప్పురంబునకుఁ జేరువ నొక్క మునిపల్లెను మిగులఁ బేరొందిన యుపాధ్యాయుఁడగు నొక్క వృద్ధతాపసుఁ బిలువనంపి యాతనికిఁ దనకూఁతు నప్పగించి యిక్కన్నియను సకలసద్గుణ సమన్వితఁగఁ జేయుఁడని యాతనితోడ నమ్మగువను జదువఁబంపిన. 28

సీ. తండ్రిపంపునవృద్ధ తాపసోత్తమువెంటఁ
దోడిబాలికలెల్లఁ గూడిరాఁగ
బాగుమీరఁగను దాఁబాఠశాలకునేగి
నాటినాటికిఁ దెల్వి తేటగల్గి
పాఠంబులెల్ల నుపాధ్యాయుఁడానంద
పరవశుఁడౌకీతిఁ భక్తిగలిగి
శ్రద్ధావినయములఁ జదువుచుఁదనతోడి
చిన్నికన్నెలలోన వన్నెమీరి

గీ. వినయసద్గుణ సదసద్వివేకసత్త్వ
రూపములు చేరి యీవరారోహరూప
మయ్యెనోసిరి తాఁబూర్ణమైనకళల
గన్యగాఁగోరియనుచు లోకమునుతింప. 29

క. ఈరీతి ననుదినంబును। గారవమునవొజ్జయింటి కడకేగుచుఁ జే
కూరఁగసద్గుణనిధియై। శారదమీరంగ నేర్చెఁ జదువులనెల్లన్. 30

వ. ఇట్లత్యంత శ్రద్ధాభక్తులతోఁ జదువుచు. 31

క. తనతోడఁగూడిచదువఁగఁ। జనుదెంచెడివారిలోనఁజక్కొరవిల్లుం
చెనరానిరూపవిభ్రమ। ఘనతేజోధికశరీరుఁగనెనొకధీరున్. 32

మ. కనియాశ్చర్యమునొంది యాతనిశుభా కారంబువీక్షించియా
ఘనునందెన్నియొ రాజలక్షణములన్ గన్పట్టియున్ రాసుతుం

డనఁగావచ్చునెయిట్లు తాపసులయాహారంబువస్త్రంబులుఁ
మునిపల్లెం దగనుంట జూడ నడుగ న్మోమాట మయ్యెం గదా. 33

క. అంచుమదిన్దలఁచుచుఁ దల వంచుక గురునొద్ద కేగి వందనమిడి సి
గ్గించుక తొలఁగింపుచును వచించెను గలభాషణములఁ జెలువవ్వేళన్

చ. వరమపవిత్రచర్యగురువర్యధరాధిప సూనుఁడో మునీ
శ్వరతనయుండొ భూసురుఁడొ శంబరవైరిసమాన తేజుఁడో
క్కరుఁ డరుదెంచి నీదుసముఖంబున విద్దెలు నేర్చుచుండునా
నిరుపమసత్యశీలుఁడు సునీతిచరిత్రుఁ డెవండొ తెల్పవే. 35

వ. అనుచు.

గీ. మృదుతరంబుగ మధురసం బొదవనిట్లు
వద్దఁ జేరుక ముద్దియ పలికినంత
మందహాసంబు సేయుచు మౌనివరుఁడు
పల్కె నిట్లని చిల్కలకొల్కితోడ. 36

వ. బిడ్డా నీమనంబునఁ గలసందియంబుం బాపి చెందంబు పొందుపరచి యానందంబు నొందఁ జేసెద నిదె యాలకింపుము తొల్లి ద్యుమత్సేనుం డను నరేశ్వరుండు గలండతండు. 37

క. వినుసాళ్వమహీరాజ్య మ్మును నేలుచు దైవయోగమున నంధుండై
ఘనరాజ్యవైభవంబటు గొని వైరులు పురము వెడలఁగొట్టగ వగతోన్

గీ. సతినిరవిదీప్తిఁ ఖించునీ సుతునిఁగూడి
సకలసామ్రాజ్యవిభవంబు శత్రువరము
గాఁగఁ గడుదుఃఖమతితోడ నేగుదెంచి
యిందుమునివృత్తి నుండెన నింద్యచరిత. 39

క. ఆరాజశేఖరునకు న్గారిమి తనయుండితండు గుణములనిధియెం
దారయ ముజ్జగములన్ నీరాసుతుఁ బోలువారలే యెడఁగలరే.

వ. చిత్రాశ్వుండను నామాంతరంబుగల యీతండు సత్యంబుదప్పమిం
జేసి సత్యవంతుండను పేరంగూడఁ బిలువంబడు వేయేల వినుము. 41

సీ. సత్యంబరయహరిశ్చంద్రునకునుమారి తండనసత్యవంతుండుదనరు
జిగిమించుకాంతికిఁ దొగలవైరికిమారి తండనసత్యవంతుండుదనరు
అస్త్రవిద్యను రేణుకాత్మజునకుమారి తండనసత్యవంతుండుదనరు
దానంబునకుబలిదైత్యేంద్రునకుమారితండనసత్యవంతుండు దనరు.

గీ. నిరుపమాకారమహితభాసురవిలాస
మంచుశతకోటికందర్పసుందరుండు
ననవెలయుచుండునారాజతనయుసొబగు
పన్నగాధిపునకైన నెన్నవశమె. 42

క. అనిపల్కి వనజలోచన! వినుమపరపయోధివేఁడివేలుపుగ్రుంకెన్
జనుమిక నిజపురికనగురు! ననుమతిఁ దమయంతిపురికినరిగిముదమునన్.

మ. ఒకులంగానకశయ్యఁ జేరిసతతం బున్మత్తతం జెందునా
కరణిన్బల్కురుసత్యవంతయనుచుంగన్మూసితాలోననా
ధరణీనాథతనూజుసద్గుణములున్ దద్రూపలావణ్యవై
ఖరియున్ దోఁపగవానివల్లభునిఁగాఁ గాంక్షింపుచున్నిచ్చలున్. 44

క. ఈరీతినత్తలోదరి! యారాసుతునిన్ వరింతు ననుచుమనమునన్
మీరాకనమందానందాం! భోరాశినిదేలి చిత్తమునఁ బలుగతులన్.

సీ. తలపోయగుణరూపధైర్యశౌర్యౌదార్య
బలదయాదులను సంపన్నుఁడైన
యుత్తమరాజన్యసత్తముఁడితఁడెపో
యాత్మేశుఁడంచు మాయయ్యతోడ
గట్టిగనాగుట్టుగుట్టుఁబెట్టకపోయి
నుడివెదనంటినా నోరురాక
యెడలేనిసిగ్గునన్నుడమినోఁటనుమాటఁ
బెనఁగొనిరానీక పెదవినొక్కె.

గీ. చెప్పకుండెదనంటినా చిత్తచోరుఁ
డైనయాతఁడెప్రాణేశుఁడౌటయెట్టు

లంచు చింతిల్లుచుండి డోలాయమాన
మానసయునౌచునుండె నమ్మానవతియు. 46

క. అరయఁగ నిట్టుల నా సుం। దర హరిణవిలోచనయును దల్లడమున వే
మరు చంచలమతి నుండఁగ। వరుసన్ జనుచుండె నట దివారాత్రంబుల్.

వ. అంత కొన్ని దినంబుల కా మన్నుఱేఁడు తన చిన్ని కన్నియ యవన్నె చిన్నె
లంగాంచి యా కన్నియ గుణవయోరూపంబుల కనురూపుండగు వరు
నరయుచుండి యొక్కనాఁ డమ్మగువను జేరంబిలచి గారవం బేపా
రనిట్లనియె. 47

క. అమ్మా నీదగు గుణరూ। పమ్ముల కెనయైనవాని వల్లభు నెదలో
సమ్మతి నొకరాసుతుఁ జే। కొమ్మా మాకును బ్రియంబు గూర్పఁగదమ్మా

క. స్థిరమతి నీకనుకూలుని। సరియగు నొకవరుని గోరి సరగున నెదలో
వరియింపుమమ్మ మాకున్। నిరుపమ సమ్మోదవార్ధి నింపఁగదమ్మా.

గీ. అనుచుఁ బ్రియమార బల్కు నా యన్నుమిన్న
మేర మీఱిన సిగ్గుచే కూరనంత
జననికడ కేఁగి గురునిచే వినినదియును
గనులఁ దాఁ జూచినది తెల్పి వినుమటంచు. 50

క. తల్లీ నా కాధరణీ। వల్లభుతనయుండె సుమ్మి వల్లభుఁ డనినన్
దల్లియు నది వినిచని నిజ। వల్లభునకుఁ జెప్పెఁ దనయ పలికిన పల్కుల్. 51

మ. సతియాలాపము తెల్లవించు నెదలో సందేహియై యొకలాఁ
వతిరో సౌఖ్యమసౌఖ్యహేతువగు నీ వైవాహికంబింక నీ
గతి నాలోచన చేయకుంటదగదీ కార్యంబు సాధింపనే
గతి చేకూరెడి నంచు దంపతులు దీర్ఘాలోచనల్ సేయుచున్. 52

వ. ఉన్నంతఁ ద్రిలోక సంచారంబొనర్చుచు మార్గవశంబున.

ఉ. తెల్లని దేహ మొప్పుఘన తేజము నన్కరమందు మించి రం
జిల్లెడు కిన్నెరం గొనుచుఁ జెల్వగు పెంజెడలంధరించి తా

నుల్లమువాసుదేవ పదయుగ్మము సన్నిధిఁజేర్చి చేతితో
నల్లనమీటుచుఁ గ్విక సి తాంబుజగర్భసుతుండు గొబ్బునన్. 53

చ. అనయము నొహరీహరి యటంచువచింపుచుమాటిమాటిక
మ్మునివరుఁడేగుదేరఁగని మోదముతో నెదురేగి తెచ్చి తా
ఘనమణిపీఠమందునిచి గాకపురూఁతును జేరఁబిల్చియా
యనఘునకంతెయుం దెలిపి యంజలిమోడ్చికరంబుభక్తితోన్. 54

క. ఇందలి కల్లనిజంబులు చందంబేర్పడఁగనాకు సర్వము సెపుడీ
సుందరి డెందంబునునా నందముఁనొందించి ధన్యనను జేయగ దే. 55

వ. అను నాసమయంబున నతనిచెంతనున్న యబ్బాలామణి లేచి యా జటిలోత్తమునకుం బ్రణమిల్లిన సర్వమంగళవు కమ్మని దీవించి యారాజసత్తముండడిగిన ప్రశ్న కుత్తరం బీయఁదలంచి యోగదృష్టిఁ చుక సారింప సావిత్రి కాంక్షించువరుం డల్పాయుష్మంతుం డగుట యెరింగి యాతండు. 56

చ. వినుమనియిట్టులంబలికె వింతజనింపఁగ నొకుమారినీ
కనుగలకోర్కెచూడ సమకూడునటంచును ద్రోపదయ్యనా
తని వరుఁడంచు నెంచకిఁక తక్కినరాజకుమారునొక్కరున్
మనమునఁగోరు మీవరుని మాటలికేటికి వేయునాడఁగన్. 57

వ. అనిన నత్యద్భుతప్రమోద నిమగ్నుండై రాజేంద్రుం డుండ యోగీంద్రున కక్కన్నియయిట్లనియె. 58

క. దోషముగల్గినచిత్తవి భూషణుఁడగువానివిడువఁబోలునెయందే
దోషముగల్గెనొయదిసవి శేషముగాఁజెప్పుమాని శేఖరమౌళీ. 59

క. అనజనపతితననెయ్యపు గొనములనిధియైనకూర్మి కూఁతునుగనుఁగొ
న్ననునయ్యబ్జవదనయు ట్లనెజనకుఁడు వినఁగనంతయతివర్యునకున్.

సీ. నిత్యసత్యవ్రత నియతిలేదీతనిఁ
గోరకుమంటివా భూరితేజ

బాహుబలాను సంపద లేదు వీనికి
వలదుండుమంటివా వరమునీంద్ర
యతులితలావణ్య యుతుఁడుగాఁడితని
మానుమటంటివా మహితకీర్తి
గుణరూపముల కనుకూలుండుగాఁడిట్టి
వరుఁగోరకంటివా పరమపురుష

గీ. కులమునను శీలమందైన కొఱతగల్గె
వీనివరియింపకంటివా మౌనిచంద్ర
యెట్టిదోషంబుగల్గెరాపట్టియందు
వేగదెల్పఁగదయ్య యోయోగివర్య 61

వ. అనచు నిట్లతి నిర్బంధనంబు చేయు నాతండెట్టకేలకు బలవంతంబున నిట్లనియె. 62

క. లోపం బావంతయునా। రాపట్టికిఁగానరాదరయ నెందునఁద
ద్రూపగుణోన్నతములనా। భూపతిసుతుఁబోలినట్టి పురుషులు గలరే.

చ. సరసవచశ్చమత్కృతి విశారదుఁడు న్వినయానువర్తియు
దురితవిదూర శౌర్యబల ధుర్యుఁడు సజ్జన వందనీయుఁడున్
సురుచిరరూపవిభ్రమయు శుండతిమాన్యుఁడు నిర్మలానుసం
చరుఁడును సద్గుణాన్వితుఁడు శక్యమెయాతని సన్నుతింపఁగన్. 64

వ. అయిన నాతని యందొక్క లోపంబు చూపట్టె నెఱిఁగించెద విను మని యక్కన్నియ కిట్లనియె. 65

శా. నీలాంభోరుహపత్రనేత్ర వినుమన్నీ విట్లు పల్కంగని
ర్గేలా దాపక తెల్పువాఁడనిఁక నేనిం కేటికిన్ జేయునీ
జాలం బాతని జీవితాంతమిటు పై సంవత్సరంబింకనూ
బాలా యాతని దక్క వేరొకనినీ భావంబునన్నిల్పుమా. 66

క. పరిణయమగు మరుసటివత్సరమున నేమరణమొందు ధవుఁ గోరి వ్యధన్
నిరతము పొందుట కంటెను। బరిణయమొల్లని పడంతి బ్రతుకే మేలౌ. 67

గీ. బాలవీవింక నెఱుఁగంగజాలవిట్టి। ఘోరవైధవ్యదుర్వ్యథాకారమకట
వరుని బాసినసతి యెజీవచ్ఛవంబు। గాననాతనిపతినిగానుమమ్మ.

వ. అనిన నప్పల్లవాధర యుల్లంబు ఝల్లుమన నల్లన నమ్మునికుల చం
ద్రున కిట్లనియె. 69

క. మతిలోన నొక్కనినిదన। పతియంచును నమ్మియుండి పరు నొక్కనినీ
గతిఁగోరియతనివిడువఁగ। సతికిని ధర్మంబెయొట్టి శాస్త్రంబరయన్.

చ. మునికులచంద్ర యిట్టుల సముద్ధతి నానతి యీఁగఁ జెల్లునే
యనఘమనీష ! నీవెఱుఁగనట్టివి ధర్మములున్న వే ధరన్
దనమదిఁ గోరి యొక్కని తుదన్ విడనాడి యొరున్వరించు పా
పిని యగునింతికంటె భువి వేఱు మహోగ్ర పాపు లుందురే. 71

మ. అననాభూతల నాథుఁ డిట్టులను నీవాలింపు మో తొయ్యలీ
వినుమీ నారదువాక్యముల్ మనమునన్వొరొందుగా దల్పకే
కనుమీ దుస్సహదుఃఖకూపమున వేగంగూలఁగాఁబోకుమీ
తనయా నీవు భరింపనేరవయొ వైధవ్యవ్యథాభారమున్. 72

చ. గరితలలోన నెల్లఁ గడుకష్టపుజీవన మాశుభంబులన్
జొరవఁగఁబోవరాదు చను చోటన మంగళమంచు నెల్లరున్
జొరచురతోడ నీచమగు చూడ్కులఁ జూచుచు నుండ్రుభూస్థలిన్
వరునెడఁబాయు కాంతలను భావమునం దలపోసిచూడుమా. 73

ఉ. పెట్టఁగరాదు భూషలను బేరిమను బువ్వులు చుట్టరాదు చే
ముట్టఁగరాదు కుంకుమము మోమునఁ బొట్టుగఁ బెట్టరాదు పైఁ
గట్టఁగరాదు పుట్టములు కామితముల్ మదిఁ గోరరాదిఁకే
పట్టున నైతువీవకట బాలిక విట్టియు మంగళంబులన్. 74

క. పలుకఁగరాదొరులనుగని। యలుగఁగరాదొకరిపై నినలఁదఁగరాదే
లలితసుగంధముపైనో। కలికీ దలఁపంగరాదొ కష్టము సుఖమున్.

వ. అనిన నమ్ముదిత ధైర్యంబువదలక కుదిరినమనంబును బదిలపరచి యి
ట్లనియె. 76

సీ. రాజీవమొసఁగునే రవిఁగాంచివికసించు
గతిసౌందరయునగ్ని కణముగాంచి
సంద్యంబులొప్పునే శశిగాంచియుప్పొంగు
కరణిమిన్నురుతార కలనుగాంచి
కేకితానాడునే కేరిపింఛమువిప్పి
వారిదమునకటు నీరుగాంచి
ఆకలిగొనుసింగమలరునే కరిఁగాంచు
గతినిహీనంబొమెకంబుగాంచి.

గీ. చిత్తమునహత్తుకొనియున్న జీవితేశు
గూడియానందముననోలలాడుకరణి
మానసాబ్జంబుచెలఁగునే మానవతికి
శుమ్ముసుందరరూపులఁజూచినంత. 77

గీ. ఏలబల్మాటలామహీపాలసుతుని
వరునిగాఁగొందునట్లుల వలదటన్న
నొరులనేరనిబరిణయం బొల్లనిదియె
గాకవేరొండుగాఁదునిక్క ముమ్మివినుడు. 78

క. అతిథభక్తినొక్కనికిఁదన
మతినర్పణసేయునవుడె మగఁడౌనిఁకసా
గతిహృదయముమార్చఁగగుణ
వతులకు లక్షణముగాదు పరమగుణాఢ్యా. 79

వ. వేయేల వినుఁడు తొలుత నాతనియందు నిలిచియున్న నాచిత్తం బొరులపైకి మరల నేరదు కావునఁ బరిణయంబున కియ్యకొనియె దరేని నాకాతండెవరుండు కాగలండట్లు కాదంటిరేని కన్యకావ్రతంబున దినంబులు గడపుదాన నింతియు నిక్కువంబన నమ్మహేంద్రుం డమ్ముని కులచంద్రునకిట్లనియె. 80

క. ముందడుగిడ నూయియమతి
కుందుచు వెనుకడుగువేయ గొయ్యియనినయ
ట్లెందునుదోపక చిత్తము
గొందలమందెడిని మానికుంజరవించే. 81

ఉ. పుత్రులులేక రాజ్యసుఖముల్ విడియేఁబదునెన్మిదేండ్లుసా
విత్రినిగూర్చి యుల్లమున వేడుచు ఘోరతపంబుచేసియీ
పుత్రినిగంటి సర్వజనపూజితగాఁదియటంచునుండన
త్యాత్రతనల్పజీవు తనయాత్మవిభుండనిఁ జింతసేసెడిన్. 82

ఆ. వరఫలంబటంచుఁ బడసినయీముద్దు
పట్టియల్పజీవివరుఁడటన్న
జంకువిడిచియతని జానూతగనుగూర్పఁ
జిత్తమెట్టులొప్పు చెప్పుమయ్య. 83

వ. అనియిట్లు విషాదహృదయుండై పల్కు నజ్జనేశ్వరుని వచనంబు
లాలించి యమ్మునీశ్వరుండు కొంతవడి దీర్ఘాలోచనంబుచేసి తన
మనంబున. 84

చ. పలువిధులందలంప నశుభంబొకటైనను గానరాకనీ
లలన ముఖాంబుజంబున విలాసగతిన్ సిరియోలలాడని
శ్చలతవసించెఁదత్కళల శాశ్వతలక్ష్మి నివాససర్వమం
గళయగు నీలతాంగికెటుగావిధిగూర్పఁ దలంచెనాతనిన్. 85

ఉ. అట్టులఁగాకవేరొకని నాత్మఁదలంపుమటంచునెంతగా
నెట్టువచింపుచున్న మనమింతచలింపఁగ నీకధీరతన్
బట్టుగనాతనిన్వరుగ బాలవరించెనులేకయున్న జే
పట్టకకన్యకావిధులఁ బ్రాణమువీడెదనంచుఁబల్కెడిన్. 86

ఉ. ఎక్కడుపూన్కినాతని నిజేశుగఁగోరెడినీలతాంగివా
డిక్కమలాక్షిపై నిమన నెక్కుడుమోహముతోడనుంచినన్

నిక్కముమీ రికిర్వురకు నిశ్చలరాగము సంధిసేయవే
గొక్కరుఁడీవివాహమున నుత్పలనేత్రినుఁ ద్రిప్పనేర్చునే. 87

వ. అనియాపతివ్రత మంగళసూత్రప్రభావంబునఁ దనప్రాణేశ్వరునకా లమృత్యువునుండి తప్పకతప్పించు ననిదృఢాభిప్రాయయుండై భూపా లతిలకునకిట్లని ధైర్యంబుచెప్పె॥ 88

ఉ. దైన్యవుపల్కు వీడి మదిధైర్యముబూనుచుకోర్కి దీర్పఁగా
జన్యకుమారుఁగూరిచివిచారమునొంద ఫలంబులేదుతా
నన్యువరింపనీమొతనయుంచితలోక పవిత్రహేతువౌ
ధన్యచరిత్రిమేయతని ధాత్రిచిరాయువుగా నొనర్చెడున్. 89

క. కావునశంకింపకనా। భూపభుసుతువరుగఁ గూర్పఁబోలునునీవి
ట్లీవనితతలఁపుఁదీర్పుము। భూవినుతగుణానుమోదభూతలనాథా.

శా. పుత్రిల్లేరనిచింతనొందకుము నీపుణ్యంబుగాఁ గాంచెనో
ధాత్రీనాయక సర్వసద్గుణవతిన్ ధర్మస్వరూపన్ భవ
త్పుత్రీరూపమునన్జరించుసుమతిన్ బ్రాలొందుచున్నట్టిసా
విత్రీదేవియె కాఁదలంపుమిమనో వీధిన్ధరావల్లభా. 91

క. గుణనిధియగునీసుతస। ద్గుణములువర్ణింపనజునకున్ శక్యమెయో
జనవరమనకుచితముని। తనయునుగల్గినమనోరథంబొడఁగూర్పన్

మ. అనుమానంబొకయింత లేకవినుమీ వత్యంతశీఘ్రంబునన్
జనివేగంబిటకున్ సతీసుతులతో సర్వంసహావల్లభుం
గొనియేతెంచెదా లేక నీవచటికే గొంపోయెదో నీసుతన్
జననాథోత్తమ పెండ్లిసేయ మెదలో సందేహముంబొందకన్. 93

గీ. నేఁటరేపటనతని సన్నిధికినేగి
యామహీవరుసమ్మతి నందివేగ
బరిణయంబొనరింపు భూవర సుతునకుఁ
దడవుసేయకుమీ యింక ధరణినాథ. 94

వ. అనిన నద్ధరణీశ్వరుండాతని యాననం బవలోకించి. 95

క. నీయానతియెట్లట్లనె। చేయఁగ సిద్ధుఁడనటంచుఁ జెప్పితిమున్నే
వేయేలయోమునీశ్వర। పాయక యియ్యెడలఁ బుధ్యవ_ర్తివిగానఁ.96

చ. పలుకులికేలవేయి మునివర్యమానంబిటు లింతనిల్వకం
గలతపడంగనేల మన కన్నులచల్వయి నీమెవుణ్యము
న్నెలకొను నాదు భాగ్యమును నెట్టులనున్న వె యట్లకాక భూ
తలధవచంద్రసూనునకుఁ దప్పక యిచ్చెద మత్ప్రియాత్మజన్. 97

వ. అంత నమ్మౌని దివంబునకేగ నాజనపతియుఁ గతిపయ దినంబులకు
సతీసుత బంధుమిత్ర పురోహితా మాత్యభృత్యవర్గంబులతోఁ జ
నిద్యుమత్సేనాశ్రమంబు సమీపించిన. 98

సీ. భేరీమృదంగాది పెనువాద్యములు మ్రోయఁ
దరుచైన కాహళ ధ్వనులు మించ
వందిమాగధులెల్ల నందందనుతిసేయు
ముందు ప్రతీహారి మొ్రక్కులిడగ
పరిజనంబులు మ్రోల సురటులు వీవంగ
దగభృత్యవరులు ఛత్రములుపట్ట
శీతాంశుముఖులెల్ల సేసలుచల్లంగ
మీరినూతుఁడొకండు తేరుదోల

గీ. నమరవిభువిభవంబులో నరుగుదేర
నట్టిసందడియాలించి యా నృపాల
మౌని శేఖరుఁడనియెఁగుమారుగాంచి
పుత్రరత్నమవినుమి యాభూరిరవము. 99

సీ. కనుగొనుమీభేరి కాహళధ్వనులవి
వినుమల్ల దేబహుజనరవంబు
గంభీరమైనశంఖారావమటుచూడు
మదెరథఘోషణంబధికమయ్యె

నదెతురంగంబుల యడుగులపను మోశిత
కరిఘీంకృతులు పెక్కుగతులనొప్పె
నిది యొక్క యవనీతలేంద్రు నాక యొగాని
తక్కొండుగాదు తథ్యమ్ము గాన

గీ. గాననెదురేగి వేగ నమ్మానవేంద్రు
దోడుకొనిరమ్ము నీవు నేనిడనిమ్ము
నింద్రసంఘంబుతో వారి నెదురుకొందు
బొమ్ము వేగమ్మె తోడ్కొనిరమ్ము పుత్ర. 100

క. అనితనయునంపి దర్భా। సనమున ఋతివరులఁగూడి సఖియయుఁ దానున్
మనుజవరేణ్యుని రాకను। గనుచుండఁగ నంతలోనఁ గౌతుకమెసఁగన్.

వ. అమ్మద్రదేశ్వరుండును బుత్రీకళత్రయుక్తుండై యారాజర్షి తనయుం
డు నిజాశ్రమమార్గంబునకు దారిచూపుచుండ నయ్యాశ్రమసమీ
పంబునకు. 102

మ. చనుదేరంగ నెరింగి దానుసతియున్సద్గౌరవంబొప్పన
మ్మనుజేశున్గొనితెచ్చి సర్వవిధులన్మన్నించియర్ఘ్యాసనం
బునాసీనుని జేసి సేమమడుగన్ భూనాథచంద్రోత్తముం
జను దేరంగ తమేమి యెయ్యదియు రాజ్యంబెద్ది నామంబనన్. 103

క. పేరశ్వపతియటందురు। ఘోరమణా వినుము మద్రభూపతినిట కే
తేరగ గతంబు దెల్పెద। ధీరోత్తమ సాధువినుత దేవసమానా. 104

క. భాసురగుణ నాసుతమది। నీసుతుపై నిలచియుంట నిశ్చలభక్తిన్
నీసతియు నీవు దయతో । నీసుదతిం గోడలిగ జనేశ్వర గొనుడీ.

చ. అతులితరూపశీలగుణయౌవనకీర్తివిలాసలక్షణో
న్నతయగు మత్ప్రియాత్మజకు నవ్యవయోగుణధైర్యశౌర్యసం
యుతుడగు నీదుపుత్రునకు నొప్పను పెండిలి గాన వేగనీ
మతిని తిరంబుసేసికొని మాటయొసంగుము మానవేశ్వరా. 106

వ. అనుటయు నజ్జనేశ్వరుం డొక్కింత శంకాకుల స్వాంతుండగుచు
నిట్లనియె. 107

చ. లలితసువర్ణ నూత్నమణి రాజితసుందర సౌధసీమలం
దలరెడు నీలతాంగి యిటులక్కట ఘోరమృగాళిలోపల
న్మెలగుచు బూరిశయ్యలను మేనొరగింపుచు నిట్టికాయదుం
పలగొని నారచీరలన పైధరియించును మేదినీవరా. 108

పి. అదియునుంగాక. 109

చ. నిలువగనీడలేక ధరణీతలమెల్లను గోలుపోయి నా
రలపయిగట్టుచున్నిటులరణ్యములం బుషిపల్లెలందు నే
నిలమనుచుంటి సంపదల నెల్లనుబాసి మునీశునట్లయీ
కలకిని దుఃఖవారధిని కానకముంపుడె భూవరోత్తమా. 110

క. చారుయశోనిధియీసుత। మారిపనాటవుల నేయమదినిదలచితే
లేరే భువిలో రాజసు। మారుల్సంపత్కరుల్సముచితకీర్తుల్. 111

వ. అనుచు నిట్లు చింతింపుచున్న యాతనింగని యమ్మద్రేశ్వరుండు.

చ. ఇలను సతీజనంబులొగి నెయ్యెడనెంతుర భాగ్యసంపదల్
సలలితశీలరూపగుణ సంపదగాక నరేంద్రచంద్రయీ
లలన సమస్తసద్గుణవిలాస యశోనిధిగాననీమది
న్దలపకు మవ్విధంబున నుదారగుణోత్తమ నాదుపుత్రికన్. 113

చ. నరవర యేలయిట్టుల మనంబున గుందెదు మాటిమాటికిన్
సిరిజలబుద్బుదంబుగతి చేకురుగాన వెకల్మిలేమిను
స్థిరమనినమ్మ తేసిరుల చేష్టలెరింగి యెరుంగనట్టు లీ
సిరివెలదిన్దలంచి మఱచింతిలబోలునె భూపరోత్తమా. 114

గీ. ఏలపలుకులు వేయిభూపాలచంద్ర
సందియంబింత లేక నీసఖియ నేలు
కొమ్మకోడలిగా నియ్యకొంచునీవ
విత్రచరితను గూర్పనీపుత్రునకును. 115

వ. అనిననమహాముని చంద్రుడిట్లనియె. 116

క. ఓధరణినాథనీతో। నాదరమునవియ్యమందనలిగుణవతియా
నీధర్మచరిత చేకొన। నేధన్యుడనైతినికననింద్యచరిత్రా. 117

వ. అనుచు నాత్మణంబు సంభ్రమానంద భరితుడై వివాహముహూ ర్తంబు గావించిన. 118

సీ. చానకు మంగళస్నానంబుగావించి
చెలగిరాసుతునకు జలకమార్చి
జిలుగుబంగరువన్నె చీనిచీనాంబరముల్
సరిగెపూలతల వస్త్రములగట్టి
ఘనసారమిళితచందన లేపనమొనర్చి
గిరిజకు మొక్కించి సురుచిరముగ
మంగళసూత్రంబు రంగారగాగట్టి
చాలముత్యపుదలబ్రాలుపోసి

గీ. బంధుజనులకునచటి తాపసులకెల్ల
వందనంబిడి వారిదీవనలనంది
పంచబాణునిసరసనుమించివెల్గు
నలరతీసతియననిల్వాన వ్వాలంది. 119

సీ. నిండుపున్నమనాటిపండువెన్నెలజిమ్ము
చిరునవ్వు మోమునచిగురులొత్త
నీలాబ్జపత్రవిశాలనేత్రంబుల
డాలుచూపులతీరుడీలుసేయ
నిగనిగల్దేలుచుసొగసులుగుల్కెడు
సిగనుసంపగివిరుల్ చిగురులొత్త
సొంపుగుల్కెడివగడంపువన్నెలగేరు
నింపైనకెమ్మోవిసొంపుమీర

గీ. ధరజగన్మోహినీరూపుదాల్చియున్న
పద్మినీకాంతుకరణివై భవముమీరి

కళలచేమించియున్నయక్కంబుకంఠి
చెలువమెన్నంగదరమెయున్నలువకైన. 120

వ. ఆసమయంబున. 121

క. పరమమునులెల్లబొగడగ। సురులటుజేయుటంచుసుమవృష్టిధరన్
గురియగనచ్చరగణములు। సరభసమునన్నాట్యమాడసందడిమెరయన్

తే. అయ్యెడ దివంబునగిరిజా। శ్రీ వాగ్వాలందులును పులోమజాది దేవ
తాంగన లెల్లరు నతిసంభ్రమంబున. 123

సీ. మృదువాక్యములగాంచి సదయురాలైమించు
సాధ్వీతనంబిచ్చె శైలతనయ
వాలునేత్రముల విశాలంబుగనిపొంగి
నిరుపమశ్రీనిచ్చె వారిజడంతి
పరమశాంతదయాది భావంబెరిగినిత్య
సద్విద్యనొసగ వాక్సరసిజాక్షి
దానధర్మవివేక తను మెచ్చినిరుపమ
సత్యవ్రతంబిచ్చె శక్రునింతి

గీ. పరమకారుణ్యనిధియంచు నెరిగికామి
తంబులొనగూడవరమిచ్చె ధరణిదేవి
పరమసాధ్వియటంచును భావమలర
దురితముల్బాయ బలికిరిసురవెలదులు. 124

వ. ఇవ్విధంబున. 125

క. సురలనుతులొప్పధరణీ। సురలాశిర్వాదఫణితి శోభిల్లగన
య్యరవిందలోచనకుతా। పరిణయ మొనరించిభూమిపాలుడుకూర్మిన్

చ. కరితురగాదిసైన్యములకాంచనరత్నవినూత్న దివ్యసుం
దరమణిభూషణంబుల ముదంబునదానిడి చింతపైకొనన్

వరునకున త్తమామలకు వారిజలోచన నప్పగించి తా
నరిగెనుమద్రకాత్మసతి యార్యబుధాది జనానుయుక్తుఁడై. 127

వ. అంతనయ్యింతి. 128

సీ. ఘనాంబరంబులుమేనతాదాల్పంగ
దగదంచుకాయవస్త్రములఁగట్టి
చారునిర్మితరత్న హారావళులవీడి
తులసిపూసలసరాలి కలుధరించి
మృదుతల్పమునబండ మొదలెకూడదటంచు
భూరిశయ్యనుమేనుఁబొందఁజేసి
వీణచేరంజిల్లు పాణియుగ్మంబును
బతిసేవఁజేయంగ బాదుకొల్పి.

గీ. శుకపికాలాపములచేత జొక్కుచుండు
వీనులను సామగానాది వితతులమర
నమితదాసీపరివృతయౌలఁదాంగి
పరమతాపసవనితలకరణినొప్పె. 129

సీ. తనదుపాతివ్రత్య ధర్మాతిశయముచే
దనప్రాణదైతుఁచిత్తముహరించి
తనవినయవివేకతలనత్తమామల
కెదనుసమ్మోదంబు నొదవఁజేసి
తనయుడకువదాన ధర్మగుణంబుచే
బంధుజనులకుసంభ్రమముఘటించి
తనదువాత్సల్యత తాలిమిచేసరి
సతులనుసంప్రీతియుతలఁజేసి.

గీ. తనదుసత్కీర్తిలోకులెల్లనునుతింప
సకలసద్గుణరాశియైసంతతంబు

వెలయుచుండెను సావిత్రి విమలగాత్ర
వనజదళనేత్రి పరమపావనచరిత్రి. 130

వ. ఇట్లు దినంబులు గడువ నక్కాంతాతిలకం బింతింతయనరాని చిం
తాభరంబున సంతతంబును తనకాంతునియంత్యదినంబులు నారదు
వాక్యంబులం దిగనెక్కొక్కదినంబె లెక్కయిడుకొనుచు మిక్కిలి
పొక్కుచు దనభర్తృపాదపద్మంబులే తనకన్నింట శుభప్రదంబులని
యతినిష్ఠం బూజింపుచు తనకిలువేల్పగు సావిత్రీవ్రతంబుచే బొ
ద్దుపుచ్చుచున్నంత. 131

క. ఆలోలాక్షీమానసంబటు। వ్యాలోలము జెందె తొంటి వైఖరి చెడగా
కాలము వాపై మృత్యువు। బాలామణి నిత్యవైభవంబుల నొంపన్.

క. దినములు గడిచెను నారదు। మునినుడివినగడువు చెల్లె మూడవనాడే
తనవరు మరణదినంబని। ఘనభయశోకార్తయగుచు కసుదైన్యమునన్

గీ. చిత్తమున మిక్కుటంబగు తత్తరంబు।
నడచి మోమున నింత ధైర్యంబు పూని
వరుని యాయువు నిలుపగావలెనటంచు
దాది త్రిరాత్రోపవాసవ్రతంబు పూనె. 134

వ. ఇట్లు రెండుదినంబులు గడచినంతట నవ్వృద్ధరాజదంపతులు కోడలు
చేయు పరమవ్రతం బెఱింగి యమ్మత్తకాశినిం జేరబిలిచి గారవం
బొదవ నిట్లనిరి. 135

క. ఏలత్రిరాత్రంబులనిటు। బాలా పారణము గొనక పట్టితివ్రతమీ
వేలీల నాచరించెదు। జాలు దెయివ్వ్రతసమాప్తిసమకూర్పంగన్ 136

చ. తనువొకయింత డస్సెను వ్రతంబును పూర్ణముగాక యుండెనా
ననమటువాడిపోయెనయనంబుల దీనత యావహిల్లెనీ
దిన మెటులుండెదో యకట తీవ్రమసాధ్యము నిట్టిదీనికై
ఘనమగు నిష్ఠబూనుటకు గారణమెయ్యది చారులోచనా. 187

గీ. అనగనయ్యిరువురకు సాష్టాంగమెరగి
యంజలిఘటించి వారికయ్యబ్జవదన

సర్వశుభదంబుగావున సంతసమున
నేనుదీనిని జేయబూనితిని కన. 138

క. శ్రమమింతదోపదియొఱ్ఱడ! నమితసుఖంబులను కామితార్థములెల్లన్
సమకూర్చునీవ్రతంబన! యామునగానదలంపనిదినునాయాసమునన్.

వ. అనుచునయ్యింతి. 140

ఉ. ఈకరణిన్ వ్రతంబును నిజేచ్ఛనుదప్పక నత్తమామలన్
జేకొని యెల్లప్రొద్దులను సేవ కొకింతయు భంగపాటుగా
నీకమనంబునందు జనియించినయుత్తల మింత పైకిరా
నీకనుయవ్విశాలహరిణేక్షణ యింతగుధైర్యమందుచున్. 141

ఉ. పున్నమనాటిశీత కరుబోలెటి నెమ్మొగమించుకేనియు
న్వన్నెదరంగనీక చెలువంబగు లేనగవుప్పసిపై
కొన్నభయంబడంచి పతికోమలపాద సరోజయుగ్మమే
కన్నులనద్దుకొంచు చెలిగాంచెను సర్వశుభోదయంబులన్. 142

క. ఈవిధినిరేండుదినములు! బోవగకడపటిదినమున బొద్దటువార్లిలం
గావనజనేత్రమనమున! నావేళనెభర్తమృత్యువనికడుభీతిన్. 143

వ. అవ్వనితామణి మృత్యువాసన్నంబెట్టు లగునోయని పలుదెరంగులదలపోయుచు నేత్రంబు నాతనింబాయక వెంటనంటియుండనంత. 144

సీ. పరిపూర్ణచంద్రబింబమువెల్గురీతిని
శోభించుముద్దు నెమ్మోముతోడ
వనజోదరునిరాణి ఘననివాసంబులై
దనరువిశాలనేత్రములతోడ
నించువిల్కానిచేమించివెల్గెడివింద్ల
సమముతావింత కన్బొమలతోడ
మానితమత్తసామజతుండములగేరు
కమనీయబాహుయుగ్మంబుతోడ.

గీ. దండకాటవికేగుకోదండరామ
ధరణిపభుడనవల్కలధారియగుచు
పరశురాజంబుగొని యాన్నపాలమాని
తనయుశిట్లనె యాసన్న తాంగిజూచి. 145

గీ. ధవళనేత్రసమిత్స్థలార్థంబుకాన
నమునకేతెంచివచ్చెద విమలమతిని
వృద్ధదంపతులనుకడుశ్రద్ధతోడ
నెట్లుచూచెదొకొరతరానీకనెందు. 146

ఉ. అంపతగప్పుటజ్జగతినన్య మొకింతయుగానలేకలో
గుందుచున్నవాడు జుమికోమలిమజ్జనకుండునీవునా
చందమెరింగియాతనిని జాలగృశించిన నాదుతల్లినిం
బొందుగసేవసేసి పరిపూర్ణసుఖంబొడగూర్చుచుండుమీ. 147

గీ. వారినెడబాయకనునీవు చేరికొల్వ
వలయుజుమ్మీయటన్నన త్తలిరుబోడి
కంతుసన్నిభుడౌనిజకాంతుజూచి
కంపరంబందిలోన చింతింపదొడగె. 148

సీ. తొలగసంగడికాని జిగిమించుమోమింక
గనదుర్లభంబౌనె వినుతచరిత
అమితసౌఖ్యావహంబగు నీదుపదసేవ
గరవౌనెనాకింకనుసుగుణాఢ్య
కడుసుధారసముచిమ్మెడి భాషణములింక
వినగనాకరుదౌనె విమలగాత్ర
పండువెన్నెలచిమ్ముచుండుచక్కనినవ్వు
లపరూపమౌనెనాకనఘచరిత

గీ: ముక్తికన్యనుగూడునాసక్తితోడ
నేగిపోదువెవిధియిట్టులినుపత్రాళి,

గట్టియీడ్వంగ నను బాసి కరుణలేక
మరణభూమికి నిపుడె భూపరకుమార. 149

వ. అనుచు నిట్లనేక విధంబుల చింతింపుచు నిజనాథునిం గనిభరింపరా
ని శోకభరంబు మరుగుపరచి యీతండు మృత్యుసన్నిధానంబున
కేగుచున్న వాడని యతిభయవశంబున. 150

గీ. హరిహరులకైన తాపసవరులకైన
ధాత వ్రాసినగీటును దాటవశమె
యయినకానిమ్ము వనమున కరుగఁదలచి
వచ్చి పల్కెడు నా ప్రాణవరుడు గాన. 151

చ. మృతికితడాత్రతన్కడు సమీపముగానె దురేగుచుండెనే
నితనినిగూడి నేడు క్షణమేనియు నేమరి యెట్టులుందునా
యతులితపుష్పపల్లవ ఫలాదులనొప్పువనంబుచూడనా
మతినిటుదోచెనామనవి మన్నన చేయుమటంచు వేడెదన్. 152

క. అనిదలచి వరునిగన్గొని
యనఘా ఫలవంతమౌ వనాంతరసీమన్
గనుగొనగ కోర్కెయయ్యెడి
చను దేరననుజ్ఞ యిమ్ము సదయుడవగుటన్. 153

మ. అనన బ్బాధవసూనుడాదరముతో నాత్మేశ్వరిన్గాంచి యి
ట్లనుగాంతా దివసత్రయంబు జనెనీ వాహార మొక్కింత చే
కొనియే రీతివనంబుసొచ్చె దిటులీ ఘోరోపవాసంబుతో
వినునా మాటల నాశ్రమంబు తగునే పీడంగ నో తొయ్యలీ. 154

క. అనకన్గొనలను దీనత దనరెడి చూపులను బ్రాణదయితుని గనియు
క్కనకాంగి యతనితో నిట్లనె మెల్లన మెండు కరుణయొ వటిలంగన్. 155

చ. తరువరపుష్పపల్లవయుతంబగు కాననసీమజూడవే
మరుకడు నాస బుట్టె నుపవాసభరంబు నొకింత లేదు నా

కరుగగనానతిందుభవదాజ్ఞనుకప్పుడు మీరియుంటినే
మరలకనేటికామితముమానసముకా హరియించెవల్లభా. 156

క. అననట్లకాకయనిమ। జ్జననీజనకులయనుజ్ఞ చయ్యనగొనిర
మ్మనననయ్యబ్జాననసర। గునవారికిదెల్పితనదు కోర్కివిధంబుకా.

వ. వారును నవ్వుచు తయిన్నండు నెట్టికామితంబులగోరి యెరుంగనిదగు
టంద దనుగ మనంబున కియ్యకొని చయ్యన రమ్మనవారిరువురుంగల
సిపోవుచు మార్గమధ్యంబున నారాజార్షి తనయుండమ్మగువను గ
నుంగొని. 158

సీ. కళ్యాణియచ్చోటగంటివే నవమ్ము
కుసుమసంయుతలతావిసరములను
పద్మాక్షివింటివేపలుభంగములదూగు
రాయంచకలకలారావములను
వనితగన్గొంటెయువ్వలసరోవరముల
మకరందమానెడుమధుపములను
ఎలనగాంచితెకమలాకరంబులనుండి
మెల్లమెల్లనవీచుచల్లగాలి

గీ. సాలపల్లవ ములగ్రోలి చాలజొక్కి
కూతలిడు మత్తకోయిల గొదమలొప్ప
సకియదిలకింపు మివ్వనసౌరభంబు.
నరయసంతతమధుమాససరణినొప్పె. 159

వ. మరియునవ్వేడ దిలకింపుము. 160

క. కడుభీతేక్షణములనటు। వడిగన్బరుగిడుచువెన్కవైపుగనుచుస
న్నొడగనినిషాదభర్తగ। దడదడతల్లడిలు హరిణదంపతులచటన్.

క. తామసుపడినంతనెశ్రీ। రామేశ్వరుపేరుమదికి రప్పించెడియా
కామునితేజీలనుగను। జామఫలంబులనుగొఱికిజారవిడిచెడుకా. 162

వ. అనుచు నవ్వనసీమం జొచ్చి యయ్యింతినింగని తొయ్యలీయుపవాస శ్రమంబున గడుడస్సియున్న దానవేను సమిత్ఫలాదులంగొని తెచ్చునంతకు నిచ్చటవిశ్రమింపుమనవుడవ్వనిత వల్లభాదేవరతోడి వనంబు భర్మనిర్మిత హర్మ్యతుల్యంబుగా దోచునాకు శ్రమంబుగలుగనోపు నేయనుచు నాతనితోడ గొంతవడిజనిన వెనుక నాతండొక వృక్షారోహణంబుచేసి శిరోభారంబున మేనుకంపింప నతి భయావేశంబున నేలవ్రాలి. 163

సీ. కలికిశిరోభార కతముననుసురులు
మేననిల్వవటంచుమేనువాల్చ
వనజాక్షియునుదుఃఖ వశముననిదియేమొ
యంతిమదశయంచు నాత్మదలచి
తనమనోహరుమృదు తనువునొయ్యననెత్తి
చిగురుటాకులనొప్పు సెజ్జజేర్చి
తలనెత్తితనయంక తలమునజేర్చుక
పలవింపుచునులోన పలువిధముల

గీ. హామనోహర నారద యతివరుండు
నాడునుడివిననుడువులు నేడుగడువ
దప్పనేర్చునె యింకేటి ధైర్యమనచు
కరతలంబును మోడ్చి యంబరముగాంచి. 164

సీ. క్షీరాబ్ధితనయనీసేవ సేసెదనమ్మ
దయయుంచ నాప్రాణదయితునెడల
నగజాత నేనీకు నతులొనర్చెదనమ్మ
కరుణతో నామనోహరునిగావ
క్షితిసతీమణినీకు చేరిమ్రొక్కెదనమ్మ
సతమునావిభుజీవయుతునిజేయ
నశరీరవాణినీయడుగులే శరణమ్మ
దురితముల్ద్రుంపనా వరునకెపుడు

గీ. జాలిలేదమ్మనీకుఖాషాలలామ
విధిబలంబుననీద్వనావిభునియసురు
లక్కటాచూచుచుండలేనడ్డుపడగ
తగునెయిట్టివిపన్నపై పగదలంప. 165

వ అనుచునిట్లు పలవింపుచుండ బ్రళయకాల మేఘ గర్జనంబునుం బో
లు నార్పులనుండి వెడలు పెనుగాడ్పుల నవ్వనభూరుహంబు లల్ల
లనాడ కేలకాలదండంబు ఝళిపింర నతిభీకరారవంబుల నుల్లంబు
తల్లడిల్ల కారుమొగిళ్ళ తెరంగున పెనుచీకటులు బయలువెడల
నత్తలోదరి దీనవదనారవిందయై తిలకింపుచుండ నెదుర. 166

సీ. నీలాచలేంద్రంబుఁగోలుకోమలసము
జ్వాలతేజవిస్తారలలితదేహు
చండాంశునిభమహోద్దండప్రచండను
ద్దండమండితగదాదండధారు
నమితకింకరసేవకాళిపరివృతు
భాసితయమకాలపాశహస్తు
రక్తాబ్జసన్నిభరక్తావలోచను
నతులితమహిషవాహనవిహారు

గీ. ధీరునతిభీకరాకారుదివ్యదేహు
నొక్కపురుషునిగాంచి మహోగ్రభీతి
వెల్లిగొనగుండెఝల్లనతెల్లవోవు
మోమునొక్కింతయొత్తియమ్మోహనాంగి. 168

చ. పలువిధులందలంచితనభావమునన్దిల కించియుంటివే
ల్పులగుమిషోననొక్కనినిబోలునితండు నటంచునెంచిచం
చలనమునొందిచిత్తమున చందనగంధిసుధామృదూక్తులన్
బలికెనుదేనియుల్చిలుకు పల్కులనయ్యినసూనుతోవగన్. 169

క. దేవా యెవ్వరొ యెందుల। కై నిల్చేసితిరొ రాఁగ గత మెద్దియనం
గా వినయవాక్యములతన। భావంబుననలరి యిట్లు బలికెఁ జెలికిన్.

క. తరుణీ యే శమనుండను। సరసిజబాంధవసుతుండ జననుతుఁడానీ
వరునాయువిపుడు చెల్లుట। నరుదెంచితి వానిఁదోడి యరుగుటకొఱకై.

చ. ధరణిని పుణ్యపాపముల దప్పక నేర్పడ బ్రాణికోటులన్
వరుసగ నాలుబిడ్డలును బంధుజనంబులు హా! యికెట్లు మా
తెరు వికనెద్దియంచుఁ గడుదీనత నేడ్చుచు నుండ వేగ నా
పరిజనులట్టి ప్రాణముల పాశము చేకొని తెత్తు రంగనా. 172

చ. నరనుతమైన నీదగు ననంతమహత్త్వము చేత నీమనో
హరుఘనపుణ్యకీర్తి విభవాతిశయంబుల చేత నాదుకిం
కరులనుబంపకే నిటకు గా నరుదెంచితి నీ పతివ్రతా
గరిమను నన్ను గాంచితివి గాక యొరుల్ నను జూడ నేర్తురే. 173

ఉ. సుద్దులి కేల నల్లదిగొ చూడుము వేళ యతిక్రమించెడిన్
ప్రొద్దటు గ్రుంకె చీకటులు బూర్ణముగా దిశ లాక్రమించెడున్
దద్దయు దుష్టజంతుసముదాయములుండెడు నివ్వనంబునన్
నిద్దురవేళ యయ్యెడిని నీనిలయమ్మును జేరబొమ్మిఁకన్. 174

గీ. వీని ప్రాణంబులను గొంచు నేను దివికి
నేగగా వలెత డవయ్యె నిటకు వచ్చి
యనుచు జనుదెంచుచుండ నయ్యంతకుండు
వాని వెను వెంటదగిలె నమ్మానవతియు. 175

వ. తనప్రాణనాథు శరీరంబు నొక్కచోట పదిలంబుపరచి యాతనిం
గూడి పోవుచు దనమనంబున నెట్టివారినైన సామవచనంబుల శాం
తాత్ములుగఁ జేయవచ్చు ననుం గాన నీతని నా వినయాలాపంబుల
నొక్కింత ప్రసన్నునిం జేసి చూచెదగాక యని. 176

క. మనమున కడు ధైర్యంబున। వెనుదీయక నతనిఁగూడి వెంటజనుచున
వ్వనితామణి తనదగు స। ద్వినయాలాపములబలికె బ్రీతి చెలంగన్.

సీ. సకలచరాచర జంతుజాలములందు
సమదృష్టితోడ ధర్మము చెలంగ
గతజన్మ సుకృతదుష్కృత కర్మఫలములు
తీరుగా విభజించి వేరువేర
క్షణముదప్పక కాల గతినాయువంతమౌ
జీవులగొంచు శిక్షితుల జేయు
న్యాయంబుదప్పని శ్రీయుతమూర్తినీ
ధర్మగుణంబుల స్తవముసేయ

గీ. వేనవేలేండ్లుజాలు నేవినుతచరిత
మహితకీర్తికలాప ధర్మస్వరూప
భక్తవనచైత్ర పరమపావనచరిత్ర
న్యాయగుణసాంద్ర యోదక్షిణస్థలేంద్ర. 178

క. ఆర్తజనరక్షకుడవు ప్రభ। యార్తనుకష్టదీనురాల నాపన్ననుస
త్కీర్తిభవదాగమమునా। యార్తినిదొలగించెనతిదయాకరమూర్తీ

వ. అను నావినయాలాపంబుల గలరి యయ్యినసూనుండతి ప్రమో
దంబున దనమనంబున. 180

చ. అతులపవిత్రపూజ్యమహిమాతిశయంబులనొప్పునీపతి
వ్రతవినయానుగుణ్యమగుభక్తివిధేయతలొప్పునీవచో
మృతమొకకొంతసోకినను మేరువునీరయిపారవచ్చునొ
ట్టితరిని నేను విశ్వమున కిందివిచిత్రమెయంచునెంచగన్. 181

క. దయయనునెరుగక జీవుల
వెయిశిక్షలనరకమునను వేల్చెడినాకీ
నయవాక్యములనువినమది
యయయొపావకుడరిని వెన్నయగుగతియయ్యెన్. 182

వ. అనుచు నయ్యంతినింగని బౌలానిర్మాణస్యంబగునిక్కాననంబునగ
డుదూరంబు నడచి డస్సియున్నదాన విటనుండి మానవజాతిక

మార్గం బగోచరంబు నగమ్యంబునుగాన నిమ్మార్గంబున రాజాలవిం
తనుండిమరలుము మానినీ నీదగు వినయాలాపంబులు నా మానసం
బు గరగించెంగాన నీవరునాయువు దక్క దక్కిన వరంబేదైన నో
క్కటికోరు మిచ్చెదనన. 183

గీ. నిత్యసత్యవ్రతుండ యోనిర్మలుండ
యతులవిజ్ఞానమూర్తి దయామయుండ
యనఘుమజ్జనకుండు పుత్రార్థిగాన
సుతశతంబిడి బ్రోవు మోనుతచరిత్ర. 184

వ. అననయ్యంతకుండట్లు కాకయిచ్చితి నింక మరలుమని తనమార్గంబు
నజనుచుండ నవ్వాలందియు వెనుదీయక నతనివెంటనంటిపోవుచు.

క. వినుమష్టదిక్పతులలో। గననెక్కడవై వనీదుగమనంబిటనా
కినయమువ్యర్థంబగునే। జనక! మదీయేప్సితంబు సఫలముగాదే.

ఉ. దేవరలోకపూజ్యులగుదివ్యులుమీదుసుదర్శనంబునన్
మీవచనామృతంబువినిమీదగుసత్కరుణాకటాక్షమే
నీవిధిజెందుచుండనికనెయ్యడనైననునాకునిష్ఠతో
నావరుగూడియుండగగనన్ చనరానిప్రదేశమున్నదే. 187

వ. అన నక్కాలుండు వెనుకదిరిగి యమ్మహాపతివ్రతంగని యత్యద్భు
తంబున దన మనంబున. 188

గీ. నరులకేరికగమ్య గోచరమయిట్టి
మార్గమునమద్భయంకరమహితఘోర
రూపమునుజూచుచునువచ్చు నీపడంతి
యారయిట్టిమహత్వ మెందైనగలదె. 189

వ. అనుచు నయ్యంతినింగని. 190

క. అతులితమగునీసుగుణా। న్వితపాతివ్రత్యమహిమవేడుక యయ్యెన్
మతికోరుమిచ్చెదనునీ। పతిజీవముదక్క నొక్కవరమునుగాత్రీ. 191

వ. అన నమ్మగువయు దేవా మీవచనం బమోఘంబు గావున మా మామ యంధత్వంబుచే బొక్కుచున్న వాడు గాన పూర్వా వలోకనం బొసంగవేయన నట్లె యొసంగితి నింక మగుడుమన నయ్యింతియు తొల్లింటి ధైర్యంబు వదలక నాతనితోడ గూడి పో వుచు. 192

క. సాప్తపదీనంబేరిని। నాప్తులగావించు ననుచు నార్యులు చెప్పం
బ్రాప్తించెనేటికికనా। యాప్తులరై తిరిగదామదాగమనమునన్. 193

వ. అదియునుంగాక దేవా దీనదయాపరుండవును కరుణాసముద్రుండవు నైన నిన్ను దిక్కుమాలి దీనురాలనై నీచరణంబులె శరణంబులు గ వేడుచున్న నన్నుం గరుణింపవే యనుటయు నతండు తిరిగిచూ చి యమ్మత్తకాశినింగని యబలా యనన్యలావణ్య కోమలంబగు నీశరీరంబేటికిక్కాననంబున బెక్కుచిక్కుల జిక్కజేసెదు. 194

క. నిక్కముసీవరునాయువు। దక్కమరేదైనవరముదయచేసెదనీ
వొక్కటికోరుచునటుపై। గ్రక్కుననునిజాశ్రమంబు కడకేగుచెలీ.

క. అననంతసాళ్వరాజ్యం। బనఘాగరుణింపు తొంటియటుమామకుదా
ననయముబరిపాలింపగ।నినవందనసాధువినుతయిపుడుసదయతన్.

చ. అననగుగాకయంచు నతడంబరవీధిని బోవదానునా
తనివెనుకంజనెందనదుధైర్యమెుకింతయు బోవనీకన
య్యినసుతుతోడసర్వవిజయీభవ మంగళరూపనీదుపా
వచనచరితంబునేకరణి బ్రస్తుతిజేయగజాలుదీశ్వరా. 197

వ అనియిట్లనేక విధంబుల నాతనింబ్రసన్నుని జేయుచు మరియు ని ట్లనియె. 198

క. పతితోడిఘోరకాననమ। మతులితనవరత్నదివ్యహర్మ్యంబగునా
పతిలేకస్వర్గమైనను। మతికడవిగదోచుచుండు మానవతులకున్.

చ. అనపతితోడిదేబ్రదుకటంచనుపూనిక కెంతయేనిదా
మనమున వింతజెంది మహిమాన్వితసజ్జనవందనీయపా

వనమగు నీచరిత్రయతి పావమతికద్భుతమయ్యెగాననీ
కొనరగనిచ్చువాఁడ వరమొక్కటిఁ గోరుము రేదిరో మదిన్. 200

వ. అనినయ్యిందువదనయు నత్యంత సంభ్రమాకులస్వాంతయగుచు
నానందపరవశంబున 201

క. కరయుగము మోడ్చి చయ్యన। శిరమునఁ గీలించి మహితసేవితకరుణా
కరదురితవారణ యిక నా। వరునాయువు నిమ్ము కామ్యఫలసిద్ధికరా.

చ. వరనుతనీదుకీర్తిలత ప్రాకుచు భూస్థలినల్లియాచరా
చరమగుజంతుజాలముల సంఖ్యయనంతముగాఁగ నీకృపా
కరసుగుణావిశేషమున గణ్యముగాఁ గణుతింపనిబ్బువిన్
పురుషసుభిక్ష వెట్టిదయఁ బ్రోవుము సర్వశుభప్రదాయకా. 203

వ. అనినతండు నివ్వెరగొని నిశ్చేష్టితుండై యప్పరమపవిత్రం గని.

మ. చెడితిన్ మోసము వచ్చెనింక నిటు నీజీవేశు ప్రాణంబు లి
ట్లుడుగంగా దనజాండ్రొంటిగతి నాలాపింపగా నైతి నే
గడు మోరంబు భవన్నివాస మిట కాక్రాంతారమధ్యంబునన్
బడతీ నీపతి నీవు సేరు వరకుం బ్రాణంబులన్ జెందెడిన్ 205

గీ. తరుణి విను నేటిదాక నీధరణి విగత
జీవులెందును మరల సజీవులౌట
చూడలేదిక ముందైన జూడరాదు
నీప్రభావమవాచ్యమై నెగడె గాన. 206

క. ఇచ్చితి నీవరుజాలగ। మెచ్చితి నీమహిమకు హాహా మేదినిలోనీ
కిచ్చితి నతులితసంపద। నిచ్చలు కైవల్యపదవి నిచ్చితి తుదకున్. 207

వ. అదియునుంగాక. 208

ఉ. నిక్కము సప్తవార్నిధులు నేడె హరించును గాక యీపవల్
చుక్కలు పుట్టుగాక భువి సూర్యుడు తప్పి జనించుగాక యా

దిక్కులునాలుగుఁ జలనిధింబడధారుణి గుంకుగాకనీ
యక్కజమైనకీర్తిలతకంతమికెన్నడు లేదుమానినీ. 209

వ. అని చెప్పి యయ్యంతకుండు నిజేచ్ఛంజనియె నావనితామణియుతో
ల్లింటిమార్గంబున దనప్రాణనాధు శరీరంబు గుప్తవరచిన ప్రదేశం
బు దడవుకొనుచు నేతెంచునంత కాతండు ముందుకంటె వేయిమ
డుంగు లధికలావణ్య తేజోవిభవాతిరేకంబుల నువ్వందివ్యశరీరంబు
తోడనవ్వనంబునసంచరింపుచుదనకెదురైనయాసావిత్రి యానందబా
ష్పలోచనయు పులకితాంతరంగయు నై జీవితేశ్వరుం జూచి పె
ద్దయెలుంగున. 210

క. నాపుణ్యరాశియల్లదె! నాపూజాఫలమనంగ నాదెసకై తా
నేవునజను దెంచెడినిక! నాపుణ్యంబేమటంచునాతిముదమునన్. 211

క. ఏమీనాభాగ్యంబహా!నామూలధనంబ నాగుణంబులనిధినా
స్వామిచను దెంచుచుంటిరి! తామేకీడాదవనట్లుదయువర్ధిలగన్ 212

చ. అనవినితొయ్యలీయెచటి కట్లరుదెంచితి వింతదాకని
వ్వనముననర్ధరాత్రమిటు వచ్చెనుగాకదుబెద్దనిద్రనా
కనులనుగప్పిలెమ్మటకు గ్రక్కునబోవలెనాశ్రమంబునం
జనకులువృద్ధదంపతులు జాలము చేయుటనెట్టులైరొకో. 213

క. కదువేగబోదమిపుడే!
నడిరేయికిమించెగాననాతీమనమి
య్యెడవినిదడసినచోన
య్యెడజననీజనకులకట యెటులుగుందెదరో. 214

వ. అనన వ్వెలందియుగత వృత్తాంతంబవ్వల నెరింగించెదంగాక యని
పరమానందంబుననాతనిగూడి నిజాశ్రమంబునకేతెంచునంతకు నా
రాజర్షి దంపతు లష్టదిశలం బరికింపుచు ద్యుమత్సేనున కంధత్వం
బు బాయుటకై యత్యద్భుతంబున దైవమాయ నెరుంగజాలక వె
రగందుచు తనయుండవ్వనంబున తడవు చేయుట పుత్ర వియోగ
దుఃఖమ్మున నక్కుమారుండలంచి. 215

సీ. ఒడిలోనదలమోపిగడియసేపానయి
మ్మడవికేగెదనంచునడుగవేల
కందమూలఫలంబులందెచ్చితినివేగ
తినుడంచుచేతికందియ్యవేల
అగ్నిహోత్రంబులకాయత్తపరచితి
చేరరమ్మనిమమ్ముజీరవేల
వనపుష్పములగొనివచ్చితి దేవతా
విధులదీర్పుడటంచుబిల్వవేల
గీ. కటకటానడిరేయినక్కాననమున
నింతితోగూడియేమైతివింతతడవు
నెన్నడేనసుదడసితేచిన్నికుఱ్ఱ
మమ్మువిడనాడితిక్షణమైన మరచియుంటె. 216
క. ననుగన్నతండ్రియిట్టుల। నిను బాసియునిముసమైననిలువంగలమే
గనుపింపవేలనికమా। కనులకుబర్వంబునేడుగావింపవయో 217
క. వనపుష్పములనుగోయగ। జనుచోనీవలసియుండి జననేరనిచో
తనయామాకెరుగింపగ। వసితామణియేమియయ్యెవనమధ్యమునన్
వ. అనుచునిట్లు పలవింపుచుండనా సావిత్రిసత్యవంతులు వృద్ధరాజ దంపతులజేరి ప్రణమిల్లినవారిందీవించి సంతోషభరిత స్వాంతుల గుచు నింతతడవు సేయుటకేమి కారణంబన నయ్యింతియు నిల్లువె డలినది మొదలిల్లు జేరువరకు గడచిన వృత్తాంతంబెల్ల నెరింగించి యిట్లనియె. 219
క. నాపుణ్యము మీభాగ్యము। నేపునఫలియించెనేడు నింతటితో నా పాపంబుబాసెకాలుని। పాపుప్పతిజీవములను బడసినకతనన్. 220
వ. అనుచుండ నంతలో నొక్క రాజభటుండరుదెంచి దేవా సాళ్వదే శంబునుండి జాబుదెచ్చితి నిదె గొనుండన నారాజవరుండత్యాతు రతవానివిప్పిచూచిన నందు. 221
సీ. శ్రీమహారాజ పూజితపాదసువిరాజ
సాళ్వమహీనాథ చంద్రమీాఱ

మీ మాఱు గానున్న మేదినీనాథుండు
శత్రుసైన్యములచే జిక్కెగాన
ననుపటియట్ల మీజనులను మమ్మెల్ల
కన్నబిడ్డలయట్ల నెన్నుకొనుచు
బరిపాలనము నర్ప నరుదెంచినాడగు
చిన్నిమనః విశ్వసించి నేగ

గీ. నిష్ఫరంబట్ల రాజ్యమై తప్పక। సాళ్వభూతలసద్బుధజనగణంబు
సకలసద్గుణధుర్యయో సాధువర్య। పాలనంబొనరింపు భూపాలవర్య.

వ. అనియిట్లు వారియు వారెల్లరు నత్యానందంబున భగవచ్చర్యలకా శ్చర్యంబుజెందుచు కోడలి పాతివ్రత్య మాహాత్మ్యంబు బలుతెరంగుల వినుతింపుచు గతిపయదినంబుల కా సాళ్వదేశంబునకేగ నచ్చటి బంధుమిత్ర పురోహితామాత్యభృత్యవర్గంబు లతిప్రమోదంబున నమ్మహీధవునకుం దొల్లింటియట్ల పట్టంబు గట్టిరంతనమ్మ దేశ్వరుండును నందన శతప్రాప్తి కానందంబు జెందుచు నందుండి తరలి యల్లుని సజీవత్వంబును వృద్ధునకంధత్వంబు బాయుటయు తొల్లింటి రాజ్యలాభంబు గలుగుటయు గని తనకూతు సచ్చరితఖ్యాతి దశదిశల వెలుంగనతిప్రమోదంబున నిజపురంబుజేరె నాద్యుమత్సేనుండును సత్యవంతు బట్టభద్రుంగావించి తా తపోనిష్ఠలంబ్రొద్దు బుచ్చుచుండ నతండును. 228

గీ. చాలవేడుక నా పుగరిబ్ధీలలామ
లంతమంగళములు బాడనప్పర మున
నెల్లెడల జయశబ్దంబులుల్లసిల్ల
మేలు మేలన తా రాజ్యమేలుచుండె. 224

క. అనియిట్లుద్రుపదనందన। జనసుతముగనెరుగ దెల్పస త్యాంగనతా
వినయంబుననవ్వాలదిం। గణుతింపుచు ఖలికెనిట్లు గౌరవమెనగ్గా. 225

వ. తల్లీ యిట్టిపుణ్యచరితం బెఱింగించితివిగాన నింతనుండియు పాతివ్ర త్యాఖ్యానంబునకై ప్రయత్నించెద నిట్టిసచ్చరిత్రంబువినుట ధన్య తమురాండ్రలో మేటిధన్యనైతినని నచ్చోటువాసి తనమందిరంబు నకేగె మరియు నిక్కథ నెవ్వరేనియువిని యీసావిత్రీమాహాత్మ్యం బునెఱింగి సజ్జనసహవాసంబు గావించిరేని ఘోరనరకప్రాప్తియును దండధరదండనంబును బాసి నిత్యానందసంధానంబగు మోక్షరా జ్యంబు చూరగొందు రదియునుంగాక. [illegible]6

గీ. అగణితంబగుకీర్తిముజ్జగములందు
నందితుదకైవల్యంబుఁజెందుచుందు
రెట్టిసతులైననీరీతిపట్టుతోడ
నీవ్రతంబాచరించిననిజ్జగమున.

గద్యము.

ఇది శ్రీపరమేశ్వరపాదారవింద సేవాపర బుధవిధేయ హారీతసగోత్రోద్భవ
సోమంచి వంశరాకాసుధాకర భీమశంకరతనూభవయు భారద్వాజ
గోత్రోద్భవ శ్రీబుర్రారాజలింగద్వితీయపుత్రదేవేంద్రనాథ
ధర్మపత్నియు, శుభయశుల పవిత్రయునగు
శ్రీనారమాంబారచితమైన
సావిత్రీవిజయము
సంపూర్ణము.

132.46